ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -4 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 28 ఏప్రిల్ 2026



# అనేక వర్సిటీలకు ఏయూ దిక్సూచి

వర్సిటీలు మన చారిత్రక సంపద

ఈ యూనివర్సిటీ కోసం ఎందరో కృషి చేశారు

యూనివర్సిటీ అభివృద్ధికి 500 కోట్లు కేటాయింపు

శతాబ్ది ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**విశాఖపట్నం, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలోని అనేక యూనివర్సిటీలకు ఆంధ్రా యూనివర్సిటీ నే దిక్సూచి అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో శతాబ్ది మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏయూ.. దేశంలోనే టాప్-5 యూనివర్సిటీల్లో ఒకటిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఏయూకు రూ.500 కోట్ల నిధులు ఇస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. మరో రూ.500 కోట్లు కార్పస్ అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. వర్సిటీలు మన చారిత్రక సంపద అని అభివర్ణించారు. వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలోమిగతా 2లో...



# ఇండియాన్యూజిలాండ్ మధ్య ఎఫ్‌టిఏ ఒప్పందం



**న్యూఢిల్లీ : ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
బారత్ న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ) ఇరుదేశాలకు ఎంతో మేలు చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సోమవారం ఇరుదేశాల నడుమ కీలక ఎఫ్‌టిఏ కుదిరిన తరువాత ప్రధాని మోడీ స్పందించారు. ఎఫ్‌టిఏ ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్య బంధాన్ని మలుపు తిప్పుతుంది. ప్రత్యేకించి రైతులు, యువజనులు, ఎంఎస్‌ఎంఇలకు ఇతోధిక ప్రయోజనం తథ్యం అని తెలిపారు. ఇరు దేశాల పురోగమన దిశలో ఈ ఎఫ్‌టిఏ మైలురాయి అయి తీరుతుందన్నారు. ఇరుదేశాల మధ్య సోమవారం ఎఫ్‌టిఏపై సంతకాలు జరిగాయి. భారతదేశంలో పర్యటిస్తోన్న న్యూజీలాండ్ వాణిజ్య, పెట్టుబడుల మంత్రి టాడ్ మెక్‌క్లేతో భారత వాణిజ్య వ్యవహారాల మంత్రి పియూష్ గోయల్ విస్తృత చర్చల తరువాత ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇ ప్పటి ఒప్పందంతో విద్యార్థులు, యువతకు అత్యధిక ప్రయోజనం చేకూరేందుకు రంగం సిద్ధం అయిందని ప్రధాని మోడీ తెలిపారు. పలు స్టార్టప్‌లు వెలుస్తాయి.మిగతా 2లో...




# బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం

బీజేపీలో చేరిన ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు

బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనం

ఈ విలీనాన్ని రాజ్యసభ చైర్మన్ ఆమోదించారన్న కిరణ్ రిజిజు

# సహజీవనం చేసి, విడిపోయేటప్పుడు లైంగిక దాడి అంటే ఎలా?

: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పరస్పర అంగీకారంతో కూడిన సహజీవనానికి, లైంగిక నేరాలకు తేడా ఉందన్న కోర్టు

కలిసి జీవించి, బిడ్డను కని, ఇప్పుడు అత్యాచారం అంటున్నారని వ్యాఖ్య

ఇది సహజీవనానికి సంబంధించిన కేసు అన్న సుప్రీంకోర్టు

2లో.



# ఇరాన్ ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఇస్తాము

: రష్యా అధ్యక్షుడు పుతిన్



యుద్ధ పరిణామాలు సహా పలు అంశాలపై చర్చ ?

పుతిన్‌తో ఇరాన్ విదేశాంగ మంత్రి భేటీ

జాతీయ భద్రతా సలహాదారులతో భేటీకానున్న ట్రంప్

చర్చలు కావాలంటే వారే రావాలని వ్యాఖ్యలు

ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చలను తోసిపుచ్చిన హిజ్బుల్లా

**వాషింగ్టన్, టెహ్రాన్ : ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
యుద్ధ పరిణామాలపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశం కావడం మంచి అవకాశమని ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి వ్యాఖ్యానించారు. పుతిన్‌తో చర్చలు జరిపేందుకు సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చేరుకున్న ఆయన ఇరాన్ ప్రభుత్వ మీడియాతో మాట్లాడారు. పశ్చిమాసియాలో యుద్ధంతో పాటు తాజా పరిణామాలు అలాగే ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ అంశాలపై కూడా చర్చలు జరపనున్నట్లు తెలిపారు.మిగతా 2లో...

# మహిళల భద్రతకు పెద్దపీట

మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం

మహిళలను అన్నరంగాల్లో ఆదర్శంగా నిలిపాం

మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి

గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం

మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు

అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే

స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమంమిగతా 2లో...




# 46.9 డిగ్రీలు

దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత...


అకోలాలో 46.9 డిగ్రీలు నమోదు

నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు

దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన

**అకోలా ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి.



# ఇంధన కొరత కృత్రిమం..

దోపిడీ కోసమేనంటూ జగన్ ఫైర్

**అమరావతి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సహజంగా ఏర్పడిన సంక్షోభం కాదని, కూటమి నాయకులు, పెట్రోల్ బంకుల డీలర్లు కుమ్మక్కై సృష్టించిన కృత్రిమ కొరత అని సంచలన ఆరోపణలు చేశారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని అనుకూలంగా మార్చుకుని దోచుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఇప్పుడు పెట్రోల్, డీజిల్ విషయంలోనూ అదే జరుగుతోందని విమర్శించారు.
మిగతా 2లో...



# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

ఏపీలో ఇంధన కొరతపై చంద్రబాబు మరోసారి టెలీకాన్ఫరెన్స్

రాష్ట్రంలో ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష

క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశం

ప్రతీ 3 గంటలకు నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచన

**అమరావతి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన సోమవారం నాడు కూడా ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.2లో...



# సహజీవనం చేసి, విడిపోయేటప్పుడు లైంగిక దాడి అంటే ఎలా?

**: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**

పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అత్యాచారం, లైంగిక దాడికి పాల్పడ్డాడని ఒక వ్యక్తిపై ఆరోపణలు చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పరస్పర అంగీకారంతో కూడిన సహజీవనానికి, నేరపూరిత లైంగిక నేరాలకు మధ్య తేడాను కోర్టు నొక్కి చెప్పింది. ఒక బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తన సహజీవన భాగస్వామిపై సదరు మహిళ లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ పిటిషన్ వేసింది.

పరస్పర అంగీకారంతో ఏర్పడిన ఆ బంధం వీగిపోయిన తర్వాత అది లైంగిక దాడి ఎలా అవుతుందని జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు సహజీవనానికి సంబంధించినదని, వివాహం కాకుండానే మహిళ బిడ్డకు కూడా జన్మనిచ్చిందని తెలిపారు.



కానీ ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోందని అన్నారు. సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారిందని ప్రశ్నించారు. వివాహ ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవేనని, కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేయడమేమిటని ప్రశ్నించారు.

పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ, నిందితుడు ఆ మహిళను కలిసినప్పుడు ఆమె వయస్సు పద్దెనిమిది అని, అప్పుడు ఆమె ఒక వితంతువు అని కోర్టుకు తెలిపారు. అతడికి కూడా అప్పటికే పెళ్లి అయిపోయిందని, కానీ ఆ విషయాన్ని దాచిపెట్టి అతడు సంబంధాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. ఇతర మహిళలను కూడా అతడు ఇలాగే మోసం చేశాడని అన్నారు.

అయితే, ఆమె పెళ్లి చేసుకోవడానికి బదులు కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరించిందని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు. పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం లైంగిక దాడి కాదని స్పష్టం చేశారు. అలాగే మహిళ పరిస్థితిపై న్యాయమూర్తి సానుభూతి వ్యక్తం చేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని సూచించారు. ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.

# అనేక వర్సిటీలకు ఏయూ దిక్సూచి

**మొదటి పేజీ తరువాయి**

రూ.64 కోట్ల పనులు ప్రారంభించామని సీఎం చంద్రబాబు వివరించారు. సాధారణ వ్యక్తి.. అసాధారణ శక్తిగా మారాలని విద్యార్థులకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విశాఖపట్నంకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఇకనుంచి గ్లోబల్ సిటీ.. ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ యూనివర్సిటీ స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తొలి వీసీ కట్టమంచి రామలింగారెడ్డి ఈ యూనివర్సిటీకి బలమైన పునాదులు వేశారని చెప్పారు. రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్.. దేశ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తు చేశారు. ఈ యూనివర్సిటీలో 58 దేశాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాష్ట్రంలో ఏయూని స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. తొలి వీసీ కట్టమంచి ఈ విశ్వవిద్యాలయానికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ఏయూలో వందేళ్ల పండగ జరుగుతోంది. తెలుగు వైభవానికి కూడా ఏయూ కృషి చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలో 58 దేశాల విద్యార్థులు చదువుతున్నారు. విశాఖ ఇకనుంచి గ్లోబల్‌సిటీ.. దీని అభివృద్ధి అన్‌స్టాపబుల్. దేశంలోని అనేక యూనివర్సిటీలకు ఏయూనే దిక్సూచి. వర్సిటీలు మన చారిత్రక సంపద.. వాటిని కాపాడుకోవాలి. ఏయూ చరిత్రలో ఇవాళ ఎంతో ముఖ్యమైన రోజు. వందేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకోవడం సాధారణ విషయం కాదు. ఏయూలో చదువుకుని ఎందరో భిన్న రంగాల్లో సత్తా చాటారు. ఇక్కడ చదవనందుకు నేను ఎంతో బాధపడుతున్నా. ఏయూ స్థాపన వెనక ఎంతో మంది కష్టం, త్యాగం ఉంది. ఈ యూనివర్సిటీ అభివృద్ధి కోసం అనేక మంది దాతలు సాయం చేశారు. ఈ వర్సిటీ రాష్ట్రానికే కాదు.. దేశానికి కూడా గర్వకారణం' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నేనూ కూడా ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థినే. విభిన్న ఆలోచనలున్న వారిని ఒక చోటికి తీసుకొచ్చే కేంద్రమే వర్సిటీ. ఇక్కడ చదువుకుని ఎందరో గొప్పవాళ్లు అయ్యారని

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. ఈ వేడుకల్లో దేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మాజీ ఉప రాష్ట్రపతి



వెంకయ్యనాయుడు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయం కన్నా ఓటమే గొప్ప పాఠం నేర్పుతుంది: ఏయూ శతాబ్ది వేడుకల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

విజయం సాధించాలంటే ముందు మన అంతర్గత ఒత్తిడిని జయించాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో ఉండే అంతర్గత ఒత్తిడిని అధిగమించగలిగితేనే ఏ రంగంలోనైనా రాణించగలమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఉదాహరణగా చూపుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"క్రికెట్ దేవుడిగా పిలిచే సచిన్ టెండూల్కర్ కూడా తన 100వ సెంచరీ చేయడానికి చాలా సమయం తీసుకున్నారు. ఆ సమయంలో ఆయన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొన్నారు. కానీ, ఓపికతో, పట్టుదలతో ఆ ఒత్తిడిని జయించి తన లక్ష్యాన్ని సాధించారు. జీవితంలో గెలుపోటములు సహజం. నిజానికి విజయం కంటే ఓటములే మనకు ఎక్కువ గుణపాఠాలు నేర్పుతాయి. కాబట్టి ఓటమికి భయపడకుండా, మరింత ధైర్యంతో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల చరిత్రను, దేశానికి అందించిన సేవలను ఉపరాష్ట్రపతి కొనియాడారు. ఈ విశ్వవిద్యాలయం వందేళ్లుగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందని, ఎందరో మేధావులను దేశానికి అందించిందని గుర్తుచేశారు. ముఖ్యంగా ఈ యూనివర్సిటీ రెండో ఉపకులపతిగా పనిచేసి, ఆ తర్వాత భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మేధోసంపత్తిని, నైతిక స్పష్టతను స్మరించుకున్నారు. విద్య ద్వారా మేధస్సుతో పాటు వ్యక్తిత్వాన్ని కూడా పెంపొందించాలన్న ఆయన ఆశయం నేటికీ ఆదర్శనీయమన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి ఎందరో ప్రముఖులు ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు కావడం గర్వకారణమన్నారు. శాంతిస్వరూప్ భట్నాగర్, పద్మవిభూషణ్, పద్మశ్రీ వంటి ఎన్నో పురస్కారాలు పొందిన మేధావులను అందించిన ఘనత ఏయూదని ప్రశంసించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంపై కూడా ఉపరాష్ట్రపతి ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, ఆంధ్రప్రదేశ్ సామర్థ్యంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినప్పుడు తాను రాజ్యసభకు అధ్యక్షత వహించానని, ఆ క్షణంలో ఏపీ ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూశానని గుర్తు చేసుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న "వికసిత భారత్" నిర్మాణానికి "వికసిత ఆంధ్రప్రదేశ్" దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిభను సరైన మార్గంలో ఉపయోగిస్తేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. భవిష్యత్తులో ఆంధ్రా యూనివర్సిటీ జాతీయంగానే కాకుండా, అంతర్జాతీయ పటంలోనూ ఒక అగ్రగామి విశ్వవిద్యాలయంగా వెలుగొందాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# మహిళల భద్రతకు పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసింది. గతంలో షీ టీమ్స్ ఏర్పాటు చేస్తే.. 'స్టాండ్ విత్ హర్' అని ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ పోలీసులు స్పందన పేరుతో మరో కార్యక్రమం తీసుకొచ్చారు. వారికి తక్షణ రక్షణ కోసం ఈ టీమ్స్ పని చేస్తాయి. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుంది అని చెప్పేందుకే నేను ఈ కార్యక్రమానికి హాజరయ్యానని సీఎం అన్నారు. అమెరికా లాంటి దేశాల్లోనే మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు ఎన్నో ఏళ్లు పట్టింది. స్వాతంత్ర్యం రాగానే భారత్‌లో మహిళలకు నెహ్రూ సమాన హక్కు కల్పించారు. ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. కానీ ఇంకా కొన్ని చోట్ల వారిపై వివక్ష ఉంది. కానీ మనదేశంలో దేశ ప్రధాని గా, లోక్ సభ స్పీకర్ గా, రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు గా మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది..

మహిళా విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి పరిపాలన లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం చేసిందన్నారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం 2013 లోనే బిల్లును కాంగ్రెస్ ఆమోదించిందని గుర్తు చేశారు.

ఇప్పటికి కొన్ని విషయాల్లో మహిళలపైన వివక్ష ఉంది..

రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మహిళలకు రక్షణ కల్పించాలి, పిల్లలకు భద్ర త ఇవ్వాలని మా ప్రభుత్వం భావించిందన్నారు. స్పందన ద్వారా తక్షణమే బాదిత మహిళలకు మానసిక భద్రత కల్పిస్తారు.. సమస్య వచ్చినప్పుడు నా పక్కన నిలబడుతుందన్న విశ్వాసాన్ని మా ప్రభుత్వం కల్పిస్తోంది.. తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశం ఇవ్వడం కోసం నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను.. సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించడం కాదు.. అసలు సమస్యనే రాకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనపైన ఉందన్నారు. మహిళల బాధలో అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చే సామాజిక బాధ్యత అందరిపైన ఉందని, ప్రభుత్వ ప్రతి సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నాం అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళలపేరుతో ఇస్తున్నాం..

మహిళకు ఆర్థిక స్వాలంభన వచ్చినప్పుడు కుటుంబం సమాజంలో నిలబడుతుంది..మహిళా సాధికారిత ను అమలు చేయడం ముఖ్యం.. 67 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాలకు 60 వేల కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను అందజేశాం..రాష్ట్రంలోని కోటీ మంది మహిళలకు సారె పేరుతో ఇందిరమ్మ చీరలు ఇచ్చాం..

28 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసింది.. ఉ చి త బస్సు ప్రయాణాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల ఆడబిడ్డలకు 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు..

స్వయం సహాయక సంఘాలకు 1000 బస్సులను కొనిచ్చి ఆర్టీసీకి లీజు ఇప్పించాం.. 1000. మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్ల ను స్వయం సహాయక మహిళలకు ఇప్పించాం.. ప్రభుత్వ ఆఫీసుల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను స్వయం సహాయక మహిళలతో ఏర్పాటు చేయించాం.. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ అన్నారు. నారాయణపేటలో స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించాం..

26 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహరణను మహిళా సంఘాలకే అప్పగించాం..26 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను స్వయం సహాయక మహిళలకు ఇచ్చాం..హైటెక్ సిటీ దగ్గర 1000 కోట్ల విలువ చేసే మూడున్నర ఎకరాల్లో మహిళా శక్తి స్టాల్స్ ను ఏర్పాటు చేశాం.. అమెజాన్ తో ఒప్పందం చేసుకుని ఆడబిడ్డల తయారు చేసే ఉత్పత్తులను అమ్మే విధంగా చేశాం.. 2034 నాటికి వన్ ట్రిలియన్ , 20247 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుందని,ఇది జరగాలంటే మహిళలకు భద్రత ఉండాలని సిఎం అన్నారు. సమాజం నిలబడాలంటే మహిళలు తమ కాళ్లపైన తాము నిలబడాలి.. ఎంత ఆర్థిక ప్రగతి సాధించినా పిల్లలు సరైన దారిలో నడవకపోతే అంతా వృథా.. పంజాబ్ లాంటి రాష్ట్రంలో మన కళ్ల ముందే డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అయింది..

వ్యసనాలబారి న పడి ఆ రాష్ట్రం కోలుకోని స్థితిలో ఉంది.. స్కూల్స్ ముందు చిన్న చిన్న దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారు.. మత్తుకు బానిసలైన వారు, గంజాయి తీసుకుంటున్న వారే ఎక్కువ మంది మహిళలు, చిన్న పిల్లలపైన అకృత్యాలకు పాల్పడుతున్నారు.. ఈ ఈగల్ ఫోర్స్ ను మా ప్రభుత్వం తీసుకువచ్చి డ్రగ్స్ పైన కఠినంగా వ్యవహారిస్తోంది.. ఎంత పెద్ద వారు ఉన్నా, సెలబ్రేటీల్స్ ఉన్నా , ప్రజా ప్రతినిధులు ఉన్నా వదలకుండా అరెస్టు చేస్తున్నాం.. ఇటీవల డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులను కూడా అరెస్టు చేశాం.. గంజాయి, డ్రగ్స్, మద్యం బానిసల వల్ల జరిగే క్రైమ్స్ పైన పీస్ కమిటీ సభ్యులు దృష్టి పెట్టాలి.. మతకల్లోలాలకే కాకుండా పీస్ కమిటీలను విస్తరించాలి.. పాఠశాలల్లో చేరే సమయంలో డ్రగ్స్ తీసుకోమని సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి.. డ్రగ్స్ ,

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు తక్షణమే ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు స్వయంగా వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో పరిస్థితులను ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం గమనిస్తూ, ప్రతీ 3 గంటలకు ఒకసారి తనకు నివేదిక అందించాలని మంత్రులను, అధికారులను ఆదేశించారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ట్యాంకర్లు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా వారిపై కఠిన చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 46.9 డిగ్రీలు

**మొదటి పేజీ తరువాయి**

దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు.

ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం దేశంలోనే అత్యధికంగా అకోలాలో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. అమరావతి (మహారాష్ట్ర)లో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది.వాతావరణ శాఖ డేటా ప్రకారం, వార్ధాలో 46.4 డిగ్రీలు, యవత్మాల్‌లో 46 డిగ్రీలు, నాగ్‌పూర్‌లో 45.4 డిగ్రీలు, చంద్రాపూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విదర్భ ప్రాంతంలో తీవ్రమైన వడగాలులు వీచాయని తెలిపింది. ఈ ప్రాంతంలో మంగళవారం వరకు ఈ వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకూడదని అధికారులు సూచించారు.

# బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**

జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు అధికారికంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనమయ్యారు. ఈ మేరకు రాజ్యసభ చైర్మన్ ఈ విలీనాన్ని ఆమోదించినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.

బీజేపీలో చేరిన ఏడుగురు ఎంపీలు ఎంతో క్రమశిక్షణ కలిగిన వారని, పార్లమెంటరీ నిబంధనలకు లోబడి పనిచేసే వారంటూ కిరణ్ రిజిజు కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించిన మంత్రి, ఇదే సమయంలో విపక్షాల 'ఇండి' కూటమిపై విరుచుకుపడ్డారు. తుక్డే-తుక్డే ఇండి అలయన్స్‌కు గుడ్ బై చెప్పే సమయం వచ్చింది అంటూ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# ఇంధన కొరత కృత్రిమం..

**మొదటి పేజీ తరువాయి**

ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయనే అంచనాలతో డీలర్లు ఉద్దేశపూర్వకంగా నిల్వలను బ్లాక్ చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ దోపిడీ పర్వంలో వారితో కూటమి నాయకులు జతకట్టి, లబ్ధి పొందేందుకు సిద్ధమయ్యారని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో ఎలాంటి కొరత లేనప్పుడు, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని, ఇది పూర్తిగా మానవ సృష్ట సంక్షోభమని జగన్ స్పష్టం చేశారు.ఈ కృత్రిమ కొరత కారణంగా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రబీ పంటల కోతల సమయం కావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని అన్నారు. పంట నూర్పిడి యంత్రాలకు రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం కాగా, సరఫరా నిలిచిపోవడంతో యంత్రాలు పొలాల్లోనే ఆగిపోతున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులు కోలుకోలేని నష్టాలను చవిచూస్తున్నారని వివరించారు. అలాగే, ఆక్వా రంగంలో ఏరియేటర్లు నడిపేందుకు డీజిల్ అందక రొయ్యలు, చేపల రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఈ తీవ్రమైన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం ఒక సమగ్ర సమీక్ష కూడా నిర్వహించకుండా, కేవలం మీడియాకు లీకులిస్తూ కాలయాపన చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. సరఫరా తగ్గుతుందనే భయంతో ప్రజలే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో విత్తనాలు, ఎరువులు, యూరియా నుంచి వంట గ్యాస్ వరకు ఇలాగే కృత్రిమ కొరత సృష్టించి చంద్రబాబు లబ్ధి పొందారని, ఇప్పుడు ఆ జాబితాలో పెట్రోల్, డీజిల్‌ను చేర్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పరిస్థితిని చక్కదిద్దాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, తగిన గుణపాఠం చెబుతారని జగన్ హెచ్చరించారు.

# ఇండియాన్యూజిలాండ్ మధ్య ఎఫ్‌టిఏ ఒప్పందం

**మొదటి పేజీ తరువాయి**

వృత్తి నైపుణ్య ఐటి ప్రతిభావంతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటి ఎఫ్‌టిఎతో న్యూజీలాండ్‌కు భారతీయ ఎగుమతులపై నూటికి నూరుశాతం సుంకం రహిత పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే విధంగా వ్యవసాయ ఉత్పత్తులు, పెట్టుబడుల అనువైన వాతావరణం నెలకొంటుందని ప్రధాని పేర్కొన్నారు.కార్మిక రంగ ప్రోత్సాహక రంగాలైన జవుళి, లెద ర్, పాదరక్షలు, వజ్రాలు , నగలు , ఇంజనీరింగ్ సరుకులు , ప్రాసిస్డ్ ఫుడ్స్ రంగాలలో పరస్పర పెట్టుబడులకు సామరస్య వేదిక ఏర్పడుతుంది. అయితే విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల రాకతో దేంలోని రైతు ప్రయోజనాలు దెబ్బతినకుండా పలు చర్యలు తీసుకున్నారు. అక్కడి నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులపై ఎటువంటి మినహాయింపులు వెలువరించలేదు. కట్టుదిట్టమైన వ్యాపార భద్రతా చర్యలకు దిగినట్లు వాణిజ్య మంత్రి తెలిపారు. ఎఫ్‌టిఎతో మైలురాయితో పలు మేలుమలుపులు, ఐటి రంగంలో భారతీయ నిపుణులకు 5000 ప్రత్యేక వీసాలు దక్కుతాయి, సాల ఉత్పత్తులు ఉల్లిపాయలపై డ్యూటీ మినహాయింపు . దీనితో ఎగుమతులకు ఊతం న్యూజిలాండ్ పాపులర్ బ్రాండ్ వైన్స్, మద్యం విరివిగా దొరుకుతుంది. బ్లాక్‌బెర్రీలు ప్రవేశిస్తాయి, ఈ ఒప్పందం ఇరుదేశాల ప్రముఖ కంపెనీలకు ఉపయోగపడటమే కాకుండా , సామాన్య ప్రజలకు కూడా ఉపయుక్తం అవుతుంది, ఇప్పుడు పలు ఆంక్షలు వీడటంతో న్యూజిలాండ్ ఉత్పత్తులు, అనేక రకాల సరుకులు భారతీయ మార్కెట్లలోకి విరివిగా చేరుకుంటాయి, న్యూజిలాండ్‌కు చెందిన ప్రఖ్యాత రకం ఉన్ని స్వెట్టర్లు, పలు రకాల వస్త్రాలు బారతదేశంలో ఇకపై చౌకగా లభించేందుకు వీలేర్పడుతుంది.

# ఇరాన్ ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఇస్తాము

**మొదటి పేజీ తరువాయి**

పాకిస్తాన్, ఒమన్, దేశాల్లో పర్యటన అనంతరం ఆయన రష్యాలో పర్యటిస్తున్నారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని అంతమొందించే లక్ష్యంతో జరగాల్సి వున్న రెండో దశ శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో పాక్ అగ్ర నాయకత్వంతో ఫలవంతమైన చర్చలు జరిగాయని వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌తో భేటీ ముగిసిన అనంతరం అరగ్చి మాస్కో చేరుకున్నారు.ఇదిలావుండగా, మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన భద్రతా సలహాదారులతో ఇరాన్ యుద్ధంపై చర్చిస్తున్నారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై జాతీయ భద్రతా బృందంతో, విదేశీ విధాన బృందంతో ట్రంప్ చర్చలు జరుపుతారని అమెరికా గ్లోబల్ వ్యవహారాల విలేకరి బారక్ రావిద్ అంతకుముందు చెప్పారు. టెహ్రాన్ ప్రతిపాదించిన కొత్త ఒప్పందం అమెరికా విధించిన పరిమితులను చేరుకోలేకపోయిందని పేరు వెల్లడించని ఇరువురు అమెరికా అధకారులు వ్యాఖ్యానించారు. ఆ నేపథ్యంలో ట్రంప్ చర్చలు జరుగుతున్నాయి. హోర్ముజ్‌ను తిరిగి తెరవడంపై అదే సమయంలో అమెరికా విధించిన నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడంపై ప్రధానంగా ఆ ఒప్పందం దృష్టి కేంద్రీకరించింది. అయితే ఇస్లామాబాద్ వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి అమెరికా ప్రతినిధి బృందాన్ని కలుసుకోకుండా వెళ్లడంతో ట్రంప్ కూడా అమెరికా బృందాన్ని వెళ్లవద్దంటూ ఆదేశాలు జారీ చేశారు. 'ఇరాన్ చర్చలు కావాలనుకుంటే వారే మా వద్దకు వస్తారు, లేదా మాకు ఫోన్ చేస్తారు.' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉభయపక్షాల మధ్య చర్చలు ప్రతిష్టంభనలో పడిన నేపథ్యంలో ఈ పరిస్థితికి కారణం అమెరికానే అని ఇరాన్ దౌత్యవేత్త ఒకరు వ్యాఖ్యానించారు.

**హోర్ముజ్ తెరుస్తాం అయితే:**అణు ఒప్పందం లేకుండానే హోర్ముజ్‌ను తిరిగి తెరిచేందుకు ఇరాన్ ప్రతిపాదించింది. ఈ మేరకు కొత్త ప్రతిపాదనను పాకిస్తాన్‌కు అందచేసింది. అయితే అదే సమయంలో తమపై అమలు చేస్తున్న బ్లాకేడ్‌ను వెంటనే ఎత్తివేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రతిపాదన వివరాలు గురించి తెలిసిన ఇద్దరు అమెరికా అధికారులు ఈ అంశాలను వెల్లడించారు. వారు తమ పేర్లు వెల్లడించడానికి ఇష్టపడలేదు. కొత్త ప్రతిపాదన పాకిస్తాన్ నుండి అమెరికా చేతికి అందింది. అయితే ఈ ప్రతిపాదనకు ట్రంప్ సుముఖంగా లేరని తెలుస్తోంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
మంగళవారం 28 ఏప్రిల్ 2026

## చిప్పగిరి మండలంలో శుభకార్యాల్లో డీజే నిషేదం

- ఎస్సై సి.వెంకట నరసింహులు



**చిప్పగిరి, ఏప్రిల్, 27 ,(రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలంలో అన్ని గ్రామాల్లో డీజే నిషేధం విధించడం జరిగిందని సోమవారం ఎస్సై సి.వెంకట నరసింహులు తెలిపారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే పెళ్లిళు ఇతర శుభకార్యాలలో డిజె సౌండ్ సిస్టం వాడటం పై పూర్తిస్థాయిలో నిషేధం విధించడం జరిగిందని, ఇటీవల డీజే వల్ల వస్తున్న శబ్ద కాలుష్యం, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని సందర్భాల్లో గొడవలకు దారితీస్తున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ,శుభకార్యాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పొరుగు వారికి ఇబ్బంది కలిగించ కూడదని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, గ్రామాల శాంతి పద్ధతుల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.

## చిప్పగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సెక్టర్ సమావేశం






**చిప్పగిరి, ఏప్రిల్ ,27,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సెక్టర్ సమావేశం మెడికల్ ఆఫీసర్ పార్వతమ్మ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు, మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ తల్లి ,శిశు, సంరక్షణ సేవలు ప్రగతిని పరిశీలించాలని, వ్యాధుల వ్యాప్తి జనన, మరణాల లెక్కలు మరియు సబ్ సెంటర్ల నుండి రిపోర్టర్లు సేకరించాలని, గ్రామాల్లో ఏవైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ సహేదా, ఆరోగ్య పర్యవేక్షకులు చంద్రకళ, రామ్మోహన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

**రీ-ఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి అవసరం**

**పీజీఆర్ఎస్‌లో 258 దరఖాస్తులు స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ప్రజా సమస్యలను నిర్దేశిత గడువు ఎస్ ఎల్ ఏదాటకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా, సమయపాలనతో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రీ–ఓపెన్ అయిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అర్జీదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారుల లాగిన్‌లలో నమోదైన 153 అర్జీలు ఇంకా ఓపెన్ చేయబడలేదని గుర్తించిన కలెక్టర్, వెంటనే వాటిని పరిశీలించి చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల పరిధిలో రీ–ఓపెన్ అయిన అర్జీలను ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, దేవాదాయ, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించిన కేసులు అధికంగా రీ–ఓపెన్ అవుతున్న నేపథ్యంలో, ఆయా సమగ్ర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 159 అర్జీల స్వీకరణ

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఈ క్లినిక్స్ ద్వారా లభిస్తోందన్నారు.

ఈ క్లినిక్స్ ద్వారా మొత్తం 159 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి – 4, అడంగల్ సవరణలు – 28, చుక్కల భూములు, 22–ఎ భూముల సమస్యలు – 25, అసైన్డ్ భూములు, ఆక్రమణలు – 33, రెవెన్యూ కోర్టు, ఆర్ఓఆర్ సంబంధితవి 35, సర్వే, రీ–సర్వే అంశాలు – 24, దేవాదాయ, వక్ఫ్ భూములు – 10 ఉన్నట్లు వివరించారు.




### పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన ముఖ్య అర్జీలు

బనగానపల్లె మండలం బీసీ కాలనీకి చెందిన తాజున్ అనే మహిళ, తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాములపాడు మండలం లింగాల గ్రామానికి చెందిన పూజల నాగేశ్వర్ రెడ్డి, తన భూమి (సర్వే నెం.148లో 3.8 ఎకరాలు) ఆన్‌లైన్ నమోదు చేసి పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. నంద్యాల పట్టణం రైతునగర్‌కు చెందిన పిక్కిలి జయమ్మ, ప్రాంతంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. గోస్పాడు మండలం గోస్పాడు గ్రామానికి చెందిన ఎం. చంద్రశేఖర్, గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని అర్జీ



సమర్పించారు.ఇంకా పలు సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించగా, వాటన్నింటినీ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా

# పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**కే.జగన్నాథం,పి.రామకృష్ణారెడ్డి పిలుపు**

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 27,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 29వ వార్డు పార్టీ కార్యకర్తల సమావేశం శ్రీ రామచంద్ర నగర్ లో నిన్న రాత్రి 7 గంటలకు 29వ వార్డు ఇన్చార్జి దంభో దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు

పిలుపునిచ్చారు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 52 వార్డులు ఉన్నాయని ఈ 52 వార్డుల కార్పొరేటర్లు వారి వారి సొంత ప్రయోజనాలు మరియు




ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏ ఒక్క కార్పొరేటర్ ప్రజల కోసం గాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గాని ఏ ఒక్కరోజు మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో మాట్లాడినటువంటి దాఖలాలు లేవని నేడు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలిలో వినిపించాలి అంటే కచ్చితంగా కమ్యూనిస్టులు అవసరమని కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించడం ద్వారా పేద ప్రజల గొంతుగా నిలుస్తారనిఅలాగే మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కారం చేస్తూ వందల మందికి పట్టాలు ఇప్పించిన చరిత్ర మన పార్టీకి ఉన్నదని నిత్యం పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చెందే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి లో గొంతు వినిపించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని దాంట్లో భాగంగానే ఎప్పుడు ఎన్నికలు జరిగినా కమ్యూనిస్టులు పోటీ చేసిన ప్రతి వార్డుల లో పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాధవి నూర్జహాన్ గిడ్డయ్య ఆచారి సి రాముడు మధు ఇబ్రహీం మరియమ్మ భీమేశ్వరి మల్లేశ్వరి ఆచారి గౌస్ మసీద్ ముదలవారు పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబానికి ఏపీఐఐసీ కాంట్రాక్టర్ నెల్లూరు శ్రీధర్ రెడ్డి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

**సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్ డిమాండ్**





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 27,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం పత్రిక విలేకరుల సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు ఎస్ షాజహాన్ జి శ్రీధర్ మండల నాయకులు వి సుధాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్ర పరిధిలోని స్టీల్ ప్లాంట్ రోడ్డులో పైపులైన్ పనులు వద్ద జరిగిన ఓపెన్ బ్లాస్టింగ్ లో బీహార్ కు చెందినటువంటి వలస కూలి పురేందర్ వయసు 60 సంవత్సరాలు ఏపీఐఐసి కాంట్రాక్టర్ ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి చేపడుతున్న పైప్లైన్ నిర్మాణ పనుల దగ్గర రెండు కాళ్లు విరిగి పేగులు బయటపడి అక్కడికక్కడే మృతి చెందాడు అని వారన్నారు తక్షణమే కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి మీద నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత వెంకటరెడ్డి అలాగే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అతని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికార యంత్రాంగం చొరవ తీసుకొని పనిచేయాలన్నారు ఇప్పటికైనా కార్మికులకు భద్రత ఏర్పాటు చేయాలని అలాగే ఏజెన్సీలో పనిచేస్తున్న కార్మికులు ఎంతో మంది కార్మికులు పనిచేస్తున్నారో అధికారులకు తెలిసి ఉండాలని వారు చెప్పారు లేనిపక్షంలో అక్కడ పనిచేసేటువంటి వలస కార్మికులను సమీకరించి ఏపీఐ ఐసి కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు

## డీజిల్ పెట్రోల్ సరఫరా అవుతుంది

**బేతంచెర్ల మండల తాసిల్దార్**



**బేతంచర్ల ప్రతినిధి, ఏప్రిల్ 27,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఈరోజుసోమవారం సాయంత్రానికి అన్ని పెట్రోల్ బంక్‌లకు పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా అవుతుంది. కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా, ఈ ఒక్కరోజు అవసరానికి మాత్రమే ఇంధనం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

భద్రతా కారణాల దృష్ట్యా బాటిళ్లు మరియు కాన్‌లలో పెట్రోల్/డీజిల్ ఇవ్వడం పూర్తిగా నిషేధించబడింది. ఎవరైనా దీనిని ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత పెట్రోల్ బంక్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోబడును.

అలాగే, స్టాక్ ఉన్నప్పటికీ **No Stock** అని బోర్డు ప్రదర్శించిన పెట్రోల్ బంక్‌లపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే ఆ బంక్‌లను సీజ్ చేయబడును.

రేపటి నుండి ఇంధన సరఫరా సేవలు యథావిధిగా కొనసాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టింది. కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

## నన్నూరులో ఎస్.ఆర్ స్కూల్ సేవా కార్యక్రమం

**ఇకపై తండ్రి లేని ముగ్గురు పిల్లలకు ఉచిత విద్య**

**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 27,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం ఎస్ ఆర్ స్కూల్ మేనేజ్మెంట్ తరఫునుంచి తెలియజేయడమేమనగా , మా ఎస్సార్ పాఠశాల నందు ప్రతి సంవత్సరం తండ్రి లేని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను స్కూల్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇస్తూ వస్తున్నాము. మేనేజ్మెంట్ తీసుకున్న నిర్ణయం ఏమిటంటే ఈ సంవత్సరం నుంచి ఇద్దరు కాకుండా ముగ్గురు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని నిర్ణయించడమైనది ఎందుకంటే అన్ని దానాల కంటే విద్య దానం చాలా గొప్పది. కనుక స్కూల్ స్టార్ట్ అయిన మొదటి సంవత్సరం మా పాఠశాల యందు కేవలం 65 మంది పిల్లలు మాత్రమే ఉంటే, అందులో నుంచి ఇద్దరికీ ఉచిత విద్యను ఇచ్చే పథకం అప్పటినుంచే ప్రారంభించాము. కాబట్టి ఈ సంవత్సరం నుంచి ముగ్గురు పిల్లలను సెలెక్ట్ చేసి ఉచిత విద్యను అందించాలని నిర్ణయించుకున్నాము. బుక్స్ మరియు వ్యాన్ ఫీజు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. స్కూల్ ఫీజు ఉండదు. తండ్రి లేని పిల్లలు జూన్ ఒకటవ తేదీ నుంచి పాఠశాల యందు తమ దరఖాస్తును దరఖాస్తు చేసుకోవాలి జూన్ 15వ తేదీన లక్కీ డ్రా ద్వారా ముగ్గురు పిల్లలను సెలెక్ట్ చేసి ఉచిత విద్యను అందించడం జరుగుతుంది. ఈ లక్కీ డ్రా సెలక్షన్స్ అనేవి దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులందరి ముందర నిర్వహించబడును. అదేవిధంగా మా పాఠశాలలో అనుభవం ఉన్న హై క్వాలిఫైడ్ టీచర్స్ ద్వారా పిల్లలకు విద్యాబోధన జరుగుతుంది. మా స్కూల్ ప్రారంభమైనప్పటి నుంచి మేము అన్ని స్కూల్స్ లాగా సండేస్ హాలిడేస్ లో కూడా మోడల్ స్కూల్స్ కోసం అని చెప్పేసి ట్రైనింగ్ ఇవ్వడం అనేది జరగదు .కేవలం మేము చెప్పిన చదువు ద్వారానే మా పాఠశాల నుంచి ప్రతి సంవత్సరం మోడల్ స్కూల్, గురుకుల, కస్తూరిబా ,స్కూల్కు విద్యార్థులు సెలెక్ట్ అవుతున్నారు. అన్నింటికంటే గొప్ప విషయం, సైనిక్ స్కూల్స్ కానీ కేంద్రీయ స్కూల్స్ కానీ, ఎంట్రన్స్ రాయాలి అంటే దాని కోసం ప్రత్యేక శిక్షణ అవసరం, కానీ మా పాఠశాల యందు చదివిన ఆర్షియ అనే అమ్మాయి ఎటువంటి కోచింగ్ లేకుండానే ,కేవలం మా స్కూల్ చదివిన చదువు ద్వారానే కేంద్రీయ కు సెలెక్ట్ అయింది. అదేవిధంగా మా స్కూల్ విద్యార్థులు మాంటేస్సరి లో ఎంట్రన్స్ టెస్ట్ రాసి సెలెక్ట్ అయ్యారు. కాబట్టి ఈ మెసేజ్ మీకు తెలిసిన అన్ని గ్రూపులలో ఫార్వర్డ్ చేసి, తండ్రి లేని పిల్లలకు ఉచిత విద్యను అందించాలని మా నిర్ణయానికి సహకరించండి .అదేవిధంగా మీకు తెలిసిన వాళ్ళు ఎవరైనా ఉంటే మా స్కూల్ లో చేర్పించండి. తెలిసిన వాళ్ళందరికీ కూడా ఎస్ఆర్ స్కూల్ గురించి చెప్పండి. ఇది ఎలా దరఖాస్తు చేసుకోవాలి అనేది నాకు ఫోన్ చేస్తే నేను చెప్తాను,ఏమేం తెచ్చుకోవాలి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి అనేది, ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే మా స్కూల్ బుక్స్ దాదాపుగా కార్పొరేట్ స్కూల్స్ లాగా చాలా హార్డ్ గా ఉంటాయి. ఎందుకంటే పిల్లలు కేవలం మోడల్ స్కూల్స్, గురుకుల, కాకుండా రాబోయే రోజులలో, ఎలాంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసిన పాస్ అవ్వాలి. అందులో సెలెక్ట్ అవ్వాలి అనే ఉద్దేశంతో నేను మొదటి నుంచి చాలా కఠినమైనటువంటి సిలబస్ ను ఛూస్ చేసుకోవడం జరిగింది. కొన్ని విద్యాసంస్థల్లో పిల్లలకు సులువైన ఈజీగా ఉన్నటువంటి సిలబస్ను సెలెక్ట్ చేసుకుని మీ పిల్లలు ఇలా చదువుతున్నారు, ఓ చదువుతున్నారు అన్నట్లుగా చూపిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎక్కడైనా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాయాల్సి వస్తే అక్కడ వాళ్లకు దెబ్బబడుతుంది. కాబట్టి నేను మా పాఠశాలలో మొదటి నుండి కూడా ప్రతి సబ్జెక్టుకు అనుభవం ఉన్న టీచర్స్ ను తీసుకొని పాఠశాలను నడుపుతున్నాము మీకు ఎలాంటి డౌట్స్ ఉన్నా నా నెంబర్ కు కాల్ చేసి మాట్లాడగలరు .ఈ పథకం నన్నూరు మరియు మీదివేమల పిల్లలకు వర్తిస్తుంది.ధన్యవాదాలు.స్కూల్ అడ్రస్ మాధవ స్వామి టెంపుల్ ఎదురుగా
మీదివేమల రోడ్,నన్నూరు ఫోన్ నెంబర్,8978612133,

## రామదుర్గం గ్రామంలో వైయస్సార్సీపీలోకి 30 కుటుంబాలు చేరిక



**చిప్పగిరి ,ఏప్రిల్ ,27 ,(రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామంలో సోమవారం 30 కుటుంబాలు ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే వీరపాక్షి సమక్షంలో వైఎస్సార్సీపీ లోకి చేరారు, మాజీ మిలిటరీ గోవిందన్న ఆధ్వర్యంలో దాదాపుగా 30 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి




మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నిరంకుశ పాలన ,నిర్లక్ష్యపు పాలన జరుగుతూ ఉందని, అమలు చేయలేని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన చంద్రబాబు ఈ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ దోచుకో దాచుకో తినుకో ప్రకారం పాలన సాగిస్తూ ఉన్నారని.తన సొంతవారి కోసమే అధికారాన్ని ఉపయోగిస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు అడిగిన వారిపై తప్పుడు కేసులు పెడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తూ నారని, జరుగుతున్న ఈ అన్యాయాన్ని చూసి ఆలూరు నియోజకవర్గంలో చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా టిడిపి లో ఉంటూ ఇప్పుడు ప్రభుత్వం తమను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉన్నందున దాదాపుగా 30 కుటుంబాల వాళ్ళు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిలో ఫేస్ యాప్ పై అధికారుల అతి ఉత్సాహం....

**పనికి వచ్చిన కూలీలను వెనక్కి పంపితే జిల్లా వ్యాప్త ఉద్యమం.... - ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం..**



**దేవనకొండ ఏప్రిల్ 27 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫేస్ యాప్ నిబంధన పై జిల్లా వ్యాప్తంగా అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారని తద్వారా కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పనికి వచ్చిన కూలీలను వెనక్కి పంపితే జిల్లా వ్యాప్తంగా ఆందోళనతో పాటు కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ హెచ్చరించారు....

సోమవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలోని సిఎల్ఆర్సి భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గణనీయంగా పని దినాలు పడిపోయాయని ఒకవైపు ఉపాధి హామీ పని దినాలు పెంచాలని చెబుతూనే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ అధికారుల నిర్వాకం వలన కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆయన విమర్శించారు వ్యవసాయ కార్మిక సంఘ పోరాటాల నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ గారు స్వయంగా ఫేస్ యాప్ అంత ముఖ్యం కాదని, అవసరమైనప్పుడు మరియు ఫోన్లో సరైన సిగ్నల్ అందుబాటులో లేనప్పుడు మాన్యువల్ గా హాజరు వేసుకుని తదనంతరం సిబ్బంది దానిని ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టంగా రాష్ట్ర కమిషనర్ నుండి ఆదేశాలన్న ఉన్నతాధికారుల మాటలు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు రెండు పూటలా ఫేస్ యాప్ ను వినియోగించి హాజరు వేయాలన్న నిబంధన లేదనే డైరెక్టర్ చెప్తున్నా కొంతమంది అధికారుల వలన కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు పని ప్రదేశాల నుండి కూలీలను వెనుక పంపించిన,పని లేదని చెప్పిన వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతమైన పోరాటాలకు సిద్ధమవుతుందని ఇది అధికారులు గమనించాలని కోరారు ఇప్పటికే పోరాడి సాధించుకున్న అనేకమైన సౌకర్యాలు ప్రభుత్వాల వైఖరి వలన కూలీలు కోల్పోయారని పేర్కొన్నారు పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు స్థానిక అధికారులు కృషి చేయాలని, సమ్మర్ అలవెన్స్, రవాణా చార్జీలు కూలీలకు ఇవ్వాలని మంచినీరు, మెడికల్ కిట్లు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని విపరీతమైన ఎండల నేపథ్యంలో మజ్జిగ సరఫరా కుఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గ్రామీణ ఉపాధి హామీలో ఇప్పటికే అక్కడక్కడ యంత్రాలతో పనిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని దీని సరిచేయడానికి ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యంత్రాలతో పని ద్వారా కొంతమంది అధికారులు ఆదాయాన్ని రుచి మరిగారని విమర్శించారు గ్రామీణ ఉపాధి హామీలో అవినీతి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న తిక్కన్న బాలకృష్ణ సహాయ కార్యదర్శులు నాగన్న రామాంజనేయులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంకుల్లో టాస్క్ ఫోర్స్ ముమ్మర తనిఖీలు

**వారం రోజులైనా డీజిల్, పెట్రోలు సరఫరా చేయడం లేదనీ ఫిర్యాదు**







**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలోనీ పెట్రోల్, డీజల్ బంకుల్లో టాస్క్ ఫోర్స్ బృందం ముమ్మర తనిఖీలు చేపట్టింది. గత వారం రోజుల నుంచి నంద్యాల జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత అంటూ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్, డీజిల్ కోసం బంకుల వద్ద వినియోగదారులు మండుటెండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి వేచిఉండాల్సి రావడం, పలుచోట్ల పెట్రోల్ బంకుల వద్ద ఘర్షణ చోటు చేసుకోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండలాల్లో తహసిల్దార్, ఎస్సై, మండల వ్యవసాయ అధికారితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు. దీంతో టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులైన తహసిల్దార్ పద్మావతి, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ , ఏఎస్సై అగ్బర్ లు సోమవారం బండి ఆత్మకూరు, సంత జుటూరులోని పెట్రోల్, డీజల్ బంకులను తనిఖీ చేసి డీజిల్, పెట్రోల్ నిల్వలను పరిశీలించారు. పెట్రోల్ నా నేతను పరిశీలించారు. ఈ క్రమంలో బండి ఆత్మకూరులోని పెట్రోల్ బంకు యజమాని రాజారెడ్డిని ఆయిల్ కంపెనీల నుంచి పెట్రోల్, డీజిల్ సరఫరా గురించి ఆరా తీయగా వారం రోజుల క్రితం డీజిల్ 15 వేల లీటర్లు, పెట్రోల్ 5వేల లీటర్ల కోసం ఇండెంట్ పంపడం జరిగిందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కానీ వారం రోజులైనా ఇప్పటికీ డీజిల్, పెట్రోల్ సరఫరా కాలేదన్నారు. సోమవారం మధ్యాహ్నం నాటికి తాము పంపిన ఇండెంట్ ప్రకారం కాకుండా పెట్రోలు 9వేల లీటర్లు, డీజిల్ 5వేల లీటర్లు మాత్రమే పంపుతున్నట్లు మెసేజ్ పంపారన్నారు. కానీ ప్రస్తుతం మండలంలో వరి కోతలు జరుగుతుండటంతో డీజిల్ వినియోగం ఎక్కువగా ఉందన్నారు. ఇలాంటి ఇబ్బందులను గమనించి అధికారులు సకాలంలో పెట్రోల్, డీజిల్ బంకులకు ఇంధనం సరఫరా చేసే విధంగా ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేయాలని పెట్రోల్ బంకు యజమానులు టాస్క్ ఫోర్స్ బృందానికి విన్నవించారు. అనంతరం బంకు యజమానులకు అధికారులు పలు కీలక సూచనలు చేశారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కృత్రిమ కొరత సృష్టించకుండా తగిన మోతాదులో పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలన్నారు. క్యాన్లు,డ్రమ్ములకు డీజిల్ పట్టరాదని సూచించారు. పెట్రోల్ బాటిళ్లలో పోయరాదన్నారు. కేవలం వాహనాల్లో మాత్రమే పెట్రోలు నింపాలని సూచించారు. రైతుల వినియోగించే వరి కోత యంత్రాలు, ట్రాక్టర్లు డీజిల్ బంకుల వద్దకు రావడం ఇబ్బందికరంగా ఉంటుంది.. కాబట్టి వారికి మాత్రమే టాస్క్ ఫోర్స్ బృందం తహసిల్దార్ సంతకంతో కూడిన కూపన్లు అందజేయడం జరుగుతుందన్నారు. కూపన్లు ఉన్నవారికి మాత్రమే వారి అవసరం మేరకు డీజిల్ పోయాలన్నారు. వారి వెంట వీఆర్వో నాగార్జున, తదితరులు ఉన్నారు

# ఓటు లేదు.... వర్గాలు ఉన్నాయి... బిజెపి పరిస్థితి



**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 27,(రిపబ్లిక్ న్యూస్ )** నియోజకవర్గం లో గత ఎన్నికల సందర్భంలో కూటమి ధర్మాన్నికి వ్యతిరేకంగా బిజెపి తరపున మురహరి రెడ్డి నామినేషన్ వేయడంతో స్థానికంగా బిజెపి విశ్వనీయతను కోల్పోయింది. ఆదేశమయంలో ఐదుమంది 'తెలుగుదేశం నాయకులు వైసీపీ పార్టీతో చెరో 15 లక్షలకు బేరం పెట్టుకొన్న సంగతి పై పట్టణంలో బహిరంగ చర్చ జరిగింది. చంద్రబాబు గాలిలో ఎమ్మెల్యే గా గెలిచిన నాగేశ్వర రెడ్డి బేరాలు కుదుర్చుకొన్న నాయకులను పార్టీ నుండి వెంటనే భహిష్కరించడంలో విఫలం అయ్యాడు. ఇప్పటికీ కొందరు తెలుగుదేశం లో కొనసాగుతున్నారు. కొందరు బిజెపి, వైసీపీ లో కలసిపోయారు. బిజెపి లో కొందరిని ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి ఆదరిస్తుండగా ఎమ్మెల్యే ను వ్యతిరేకించి బిజెపి లో చేరిన వర్గం మరో శిభిరం నడుపుతూ బిజెపి రెండుగా చీలిపోయింది. జిల్లా బిజెపి నాయకత్వం అవసరాన్నిబట్టి రెండు వర్గాలను వాడుకొంటూవున్నా ఎమ్మెల్యే కి లోబడి పనిచేస్తూవుందన్నది స్పష్టంగా తెలుస్తోంది. వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులను పట్టణ సీఐ శ్రీనివాసులు బూటు కాళ్ళతో తన్నిన విషయంలో హిందువులకు మద్దతుగా బిజెపి జిల్లా, స్థానిక నాయకత్వం ఎదో చేసేస్తామని సోషల్ మీడియా ప్రగల్బాలు చెప్పి ఏమీ చేయకపోవడాన్ని సీఐ, ఎమ్మెల్యే కు అనుకూల చర్యగా ప్రజలు ముఖ్యంగా హిందువులు భావిస్తున్నారు. శ్రీ కోతులబావి ఆంజనేయస్వామి గుడి స్థల వివాదంలో స్థానికంగా బిజెపి పాల్గొన్నా జిల్లా నాయకత్వం స్పందన శూన్యం. నందవరం మండల కేంద్రంలో బిజెపి జండా కట్ట కట్టుకొంటూవుంటే ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి అనుచరులు పోలీసులతో అడ్డుకొన్నారు. భారీ పోలీస్ బందోబస్త్ తో బిజెపి జండాను ఎగురవేయనీయలేదు. ఇది ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి చేయించాడని స్పష్టంగా తెలిసినా జిల్లా బిజెపి నాయకత్వం మౌనంగా చూస్తా ఉండిపోయింది. తరువాత జండా కట్ట కట్టినా ఇంతవరకు బిజెపి జండా ఎగురవేయలేకపోవడం పై ప్రజలు నవ్వుకొంటున్నారు. పార్టీ అభిమానులు అవమానంగా భావిస్తున్నారు. బిజెపికి నియోజకవర్గంలో పెద్దగా ఓట్లు లేకపోయినా కూటమిలో భాగస్వామ్యం, కేంద్రంలో అధికారం, మోడి ప్రజధారణను ఆసరాగా తీసుకొని ఓట్లను పెంచుకోకపోగా వర్గాలుగా ఏర్పడి కేవలం సోషల్ మీడియాకే స్థానిక బిజెపి పరిమితం అయ్యింది. మొత్తానికి... బిజెపి స్థానికంగా ఎమ్మెల్యే అనుకూల వర్గం, వ్యతిరేకవర్గంగా రెండుగా చీలిపోయి... ఎమ్మెల్యే కనుసన్నలలో జిల్లా, స్థానిక బిజెపి నాయకత్వం పనిచేస్తూవుందని ప్రజలు విమర్శించుకొంటున్నారు.

# కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

**. 25 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు**

**. మే 1వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు.**

**. జూన్ ,2 వ తేదీన శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు**




**నంద్యాల ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్) :** కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన -2026"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 25 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతాయని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ రెండవ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్,అన్నెం శ్రీనివాసరెడ్డి, రంగనాథ్ ల పర్యవేక్షణలో కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8142962974, 7989627760,6300715927

# తెర్నేకల్ గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి... : సిపిఎం






**దేవనకొండ ఏప్రిల్ 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** తెర్నేకల్ గ్రామంలో గత మూడు నెలల గా తేర్ బజార్ నుండి రామస్వామి కాలనీ వరకు తీవ్రంగా మంచినీటి సమస్య ఉందని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని రెండవ సచివాలయం ముందు మహిళలు, ఆయాకాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.. సోమవారం నాడు తెర్నేకల్ గ్రామంలోని రెండవ సచివాలయం ముందు తాగునీటి సమస్య పరిష్కారంలో విఫలమైన గ్రామపంచాయతీ, సచివాలయాధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు నిరసనకు దిగారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మహబూబ్ బాషా మాట్లాడుతూ ఒకటి మరియు రెండో వార్డుల్లో దాదాపు 200 పైబడిన ఇళ్లకు తాగునీటి సరఫరా గత మూడు నెలలుగా సరిగ్గా లేదని అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్న నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు మండు వేసవిలో తాగునీటి పరిష్కారంలో అధికారం నిర్లక్ష్యం పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు తేరు బజార్ నుండి రామమ్మ కాలనీ వరకు తాగు నీటి సమస్య వెంటనే పరిష్కారం చేయకపోతే సచివాలయానికి తాళం వేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు అనంతరం సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్ నాగేంద్ర ఆయా కాలనీవాసులు శేషు, ఈశ్వరమ్మ, లింగమ్మ, తిప్పమ్మ, ఆలవ దొడ్డమ్మ, పార్వతి, కృష్ణవేణి, లక్ష్మీ ,కవులమ్మ, శివమ్మ ,వెంకటలక్ష్మి, హనుమంతమ్మ రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అవుకు గ్రామపంచాయతీ ఇన్‌చార్జి ఈవోగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకారం

**అవుకు, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):** అవుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఇక్కడ ఈవోగా విధులు నిర్వహిస్తున్న హరి ప్రతాప్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఆయన వైద్య చికిత్స నిమిత్తం మెడికల్ లీవ్ లో వెళ్లడంతో, పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవో ఆదేశాల మేరకు కె.శ్రీనివాసులను ఇన్‌చార్జి ఈవోగా నియమించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కె.శ్రీనివాసులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా, పారదర్శకంగా అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని ఆయన సూచించారు.

# ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి.

**..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**



**కర్నూలు, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా గడువు లోపు పరిష్కరించాలన్నారు. ఎట్ టూ వ్యూ లో ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. అధికారుల లాగిన్ లోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. 1100 కాల్ సెంటర్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారని, ఫీడ్ బ్యాక్ ద్వారా సంతృప్తి వ్యక్తపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డి ఆర్ ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ, కొండయ్య, సునీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేలరాలిన ఒక బహుజన ధ్రువతార కన్నం రఘు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
(మాజీ సర్పంచ్ రాళ్ల రామన్నపేట బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కి కన్నీటి వీడ్కోలు)
అటువంటి బహుజన ఉద్యమా నాయకుని పాడే మోస్తున్న సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం
మహనీయుల బాటలో నడుస్తున్న నిషాని రామచంద్రం గారికి ప్రత్యేకంగా ధన్యవాదములు ఎక్కడ ఏ సమస్య ఉన్నా కార్యకర్తలకు ఏ ఇబ్బంది ఉన్న మంచిగా పలకరిస్తూ వాళ్లకు మనోధైర్యాన్ని ఇస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్న నిషాని రామచంద్రం అన్నగారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తూ, భవిష్యత్తులో తెలంగాణ బీఎస్పీ రథసారథి కావాలని ఆకాంక్షిస్తూ మరింత ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు భరోసా కల్పించడంలో నిషాని రామ్ చందర్ చేసిన సంకల్పం గొప్పగా కార్యకర్తలకు ఏదో ఇవ్వడమే చేయడమే కాకుండా ఇప్పుడున్న సందర్భంలో ప్రస్తుతం పరామర్శించడమే పెద్ద గొప్పగా ఉన్న సందర్భంగా బహుజన బిడ్డ అంతిమయాత్రలో పాల్గొని గొప్ప మనసులు చాటుకున్న నిషాని రామచందర్ కు నారాయణఖేడ్ అసెంబ్లీ ఇంచార్జ్ పందరి అన్నారు మనసారా వేడుకుంటున్నాను

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదింపు

### రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు సోమవారం బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఇది ఫేక్ ఈ -మెయిల్ అని నిర్ధారించారు. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. మెయిల్ సోర్స్, ఐపీ అడ్రస్ తదితర వివరాలను ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. తనిఖీల సమయంలో కాసేపు విమానాశ్రయంలో భద్రతా జాగ్రత్తలు చేపట్టినప్పటికీ, సాధారణ విమాన సేవలకు పెద్ద అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. ఇది ఫేక్ ఈ -మెయిల్ అని తేలడంతో విమానాశ్రయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# మెదక్ జిల్లాలో ట్రావెల్ బస్సు దగ్ధం

### ఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**మెదక్, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)::** మెదక్ జిల్లాలోని మాసాయిపేట వద్ద ఎన్‌హెచ్ -44పై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ఈ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగింది. అదృష్టవశాత్తూ డ్రైవర్, క్లీనర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో సాంకేతిక సమస్య తలెత్తడంతో, దానిని రిపేర్ చేయించడం కోసం హైదరాబాద్ నుంచి మెదక్ తీసుకువచ్చారు. రిపేర్ పనులు పూర్తయిన తర్వాత సోమవారం తెల్లవారుజామున డ్రైవర్, క్లీనర్ బస్సును తీసుకుని తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరారు. మాసాయిపేట పరిసర ప్రాంతాల్లో ప్రయాణిస్తుండగా, బస్సు ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. మంటలు నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తానికి వ్యాపించాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో డ్రైవర్, క్లీనర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సులో నుంచి కిందకు దూకేశారు. దీంతో వారు క్షేమంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో ఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు గంటసేపు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయా? లేదా రిపేర్ పనుల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మల్లాపూర్ ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో జెండా గద్దె వద్ద పార్టీ జెండాను బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రాజోజి సాయిరామ్ చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర వహించిందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కెసిఆర్ గారి సారధ్యంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. అలాగే కేసీఆర్ సారథ్యంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ నాయకత్వంలో ఉత్సాహంతో పనిచేయాలని వచ్చే సాధారణ ఎన్నికల్లో మూడవసారి విజయకేతనం ఎగురవేయాలని అందుకోసం కార్యకర్తలు పార్టీ కోసం నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక ఎన్నికలలో అధిక స్థానాలు గెలిచేలా ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని, మరింత రెట్టింపు ఉత్సాహంతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సురకంటి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రంగు రామ గౌడ్, వార్డు సభ్యులు కలుసాని రాజన్న, బాస రాజారెడ్డి, మహమ్మద్ బషీర్, కత్తి నరేష్, ఏనుగు రాములు, కాటిపల్లి నారాయణ, ఎడుమల నర్సారెడ్డి, బొల్లారపు వినోద్, మామిడి నరేందర్, బైర రాజు, బైర రాకేష్, ఎద్దండి గంగారం, ఎడుమల నర్సారెడ్డి, చెన్నూరి ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగల పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం



**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక మృత్యుంజయశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఆలయంలో జరిగిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది ఉదయాన్నే ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రి పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరిగింది ఈ ఉత్సవానికి జంగం శంకరప్ప అల్లుడు శివశంకర్ కుటుంబ సభ్యులు ఉభయదారుల వ్యవహరించారు కళ్యాణోత్సవం తర్వాత మజారా రెడ్ల ఆధ్వర్యంలో పరమశివుడు ఏనుగు వాహనంపై పూరేగాడు బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

# నిబంధనల మేరకే పెట్రోల్ సరఫరా చేయాలి



**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 రిపబ్లిక్ న్యూస్**
ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ డీజిల్ ను సరఫరా చేయాలని తహసిల్దార్ పార్వతి అన్నారు సోమవారం స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో సోదాలు నిర్వహించారు ప్రస్తుత పరిస్థితులలో పెట్రోల్ బంకులు నిలువలు ఉండాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా క్యాన్లు బాటిళ్లకు పెట్రోల్ డీజిల్ ఇవ్వరాదన్నారు ప్రభుత్వం చెప్పిన విధంగా వాహనాలకు పెట్రోల్ పట్టాలని ఆమె సూచించారు కారుకు 15 లీటర్లు లారీకి 50 లీటర్లు బస్సుకు 100 లీటర్లు స్కూటర్కు రెండు లీటర్లు పెట్రోలు డీజిల్ను పట్టాలని ఆమె నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు అనంతరం పెట్రోల్ పంపును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భరత్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తరప్రదేశ్ వారణాసిలో జరిగిన (ఎస్ బి ఎస్ పి)పార్టీ అధ్యక్షులు

# ఓం ప్రకాష్ రాజ్ భర్ క్యాబినెట్ మంత్రి పిలుపు మేరకు సభా సమావేశం లో పాల్గొన్న కుప్పం వాసి మధు...





**రిపబ్లిక్ న్యూస్,కుప్పం ఏప్రిల్ 27**ఉత్తరప్రదేశ్ వారణాసిజిల్లాలో లో పార్టీ బలోపేతం కొరకు నిర్వహించిన (ఎస్ బి ఎస్ పి )పార్టీ చైర్పర్సన్ ఓం ప్రకాష్ రాజ్ భర్ వారి సమక్షంలో ఉత్తరప్రదేశ్లోని వివిధ ప్రాంతాల వాసులు యాభై మంది వివిధ వర్గాల వారు పార్టీ తీర్థం పుచ్చుకుని కూటమి ప్రభుత్వమైన (ఎస్ బి ఎస్ పి పార్టీలో చేరారు ఈ సమావేశానికి కర్ణాటక రాష్ట్ర మునకు పిలుపు రాగానే కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా కుప్పం వాసియైన మధు కి సమాచారం అందించి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి యైన ఓం ప్రకాష్ రాజ్భర్ ఆదేశాల మేరకు మీరు రావాలని పిలుపు నివ్వగా తాను హాజరై వారి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొని సుహెల్ దేవ్ చిత్రపటాన్ని బహుకరించి వారినుంచి ఆశీస్సులు తీసుకున్నారని అనంతరం లక్నో లోని నివాసానికి ఆహ్వానం ఇవ్వగా అక్కడకి వెళ్లడం జరిగిందని తెలిపారు (ఎస్ బి ఎస్ పి )పార్టీ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వ భాగస్వామియైన పార్టీ అని ఓం ప్రకాష్ రాజ్భర్ ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ప్రముఖ ప్రజా నాయకుడుగా చక్రం తిప్పుతూ ఉత్తరప్రదేశ్ సి ఎం యోగి ఆదిత్య నాథ్ చే (ఎస్ బి ఎస్ పి )పార్టీ బలోపేతం చేయనుద్దేశంతో ఎన్ డి ఏ తో చేతులు కలిపి కూటమి ప్రభుత్వం అభివృద్ధి కి సహకరిస్తూ ఇంతయ్ అంతయ్ వటుడింతయ్ అని పార్టీ కొరకు శ్రమిస్తూ ప్రజా నాయకుడుగా రాణి స్తున్నారని వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ, మరియు వికలాంగుల అభివృద్ధి శాఖ మంత్రిగా (ఎస్ బి ఎస్ పి )పార్టీని భారత దేశమంతటా ప్రభావితం కావటానికి కృషి చేస్తున్నట్లు ఓం ప్రకాష్ రాజ్భర్ గురించి మధు తన మాటల్లో వారి సంక్షిప్తంగా వ్యక్త పరిచారు

### గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ

# తహసీల్దారు కార్యాలయంలో వినతి




**మల్లాపూర్ ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
మండల కేంద్రాల్లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాధుసంతుల పిలుపుమేరకు గోసంతతిని కాపాడాలని అందుకుగాను గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఈ ఉద్యమం చేపట్టడం జరిగిందని గో ఆరాధనా దినోత్సవం సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రికి, కలెక్టర్లకు, మండల తాసిల్దారులకు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే గోవును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ 26 వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ జెండాని ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు



**మల్లాపూర్ ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, మరియు ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయన్న ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ జెండాని ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమంలో బిఆర్ఎస్ పార్టీ మరియు కేసీఆర్ గ పాత్రని మరియు రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ గారి నేతృత్వంలో తీసుకొచ్చిన పథకాలు, ఆయన పాలన మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పోయిన తర్వాత ప్రతిపక్ష పాత్రలో పార్టీ నాయకత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం, రైతుల కోసం, రాష్ట్రం కోసం పార్టీ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, వార్డ్ సభ్యులు ఇడగొట్టి లసమయ్యా, ఎండి అమీన్, మామిడి లక్ష్మీ నర్సయ్య, మాజీ సర్పంచ్ నత్తి లావణ్య నర్సయ్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అద్వాల మల్లేష్, ఉపాధ్యక్షులు మైలారపు లక్ష్మీ నర్సయ్య నాయకులు దేవరెడ్డి,సురేష్, కమలాకర్, మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత నాయకుడు పలంచ రాజీవ్ గాంధీకి అంబేద్కర్ నేషనల్ అవార్డు

### మాల మహానాడు అధ్యక్షులు హత్నూర గారికి దక్కిన గౌరవం






**హత్నూర 27 ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్)**
కొన్యాల గ్రామం హత్నూర మండలం సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సర్వీస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో దళిత నాయకుడు మాల మహానాడు హత్నూర మండల అధ్యక్షులు పాలంచ రాజీవ్ గాంధీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ప్రకటించడం బడింది రాజీవ్ గాంధీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు సెలెక్ట్ కావడం చాలా సంతోషమని వ్యక్తపరిచారు ఉంటూ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా బహుజన వర్గాలకు ఎప్పుడూ అందుబాటులో మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను ఎప్పుడు చైతన్య పరుస్తానని ఒక ప్రకటనలో తెలిపారు ఉంటా అని తెలిపారు జూలై 15న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకు పోతున్నానని చాలా సంతోషమని వ్యక్తపరిచారు

# బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు బిక్షపతి



**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
తెలంగాణ భవన్ లో నిర్వహించ తలపెట్టిన టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ పార్టీ పునర్నిర్మాణం పై చర్చించే అంశాలకు రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకులు పాల్గొన్న సందర్భంగా ఈ యొక్క కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన చిన్న వయసులోనే రాష్ట్ర నాయకత్వం పదవిని అనుభవించిన బిక్షపతి అన్న పాల్గొనడం జరిగింది

# రెవెన్యూలో "భూ" మయగాళ్లు

- లక్షల్లో ముడుపులు తీసుకున్న అధికారులు
- ఒక వర్గానికి మొత్తం భూమి ధారా దత్తం
- సెటిల్మెంట్ చేసుకోండి .. తహసిల్దార్ ఏకపక్షం
- ఆ మండలంలో పైసలిస్తేనే ఫైళ్లు కదులుతాయ్
- ఇది మండల తహసిల్దార్ నిర్లక్ష్య నిర్వాకం
- జిల్లా కలెక్టర్ "భూ" ఆక్రమణదారులపై దృష్టి సారించేనా
- భూ హక్కుదారులకు "ముటేషన్" తిప్పలు తప్పవా




**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 27, సెట్టూరు / అనంతపురం**

వంశపారపర్యంగా తర తరాల నుంచి అనుభవంలో ఉన్న భూములకు డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ కూడా ఎట్టకేలకు వాటిని రెవెన్యూ అధికారులు అదే రెవెన్యూ లో పనిచేసే ఓ వీఆర్ఏ అధికారికి అప్పనంగా కట్టబెట్టారు. అన్నదమ్ములకు బాగ పరిష్కారాలు చేయాల్సి ఉంది. ముటేషన్ చేసి ఒక్కొక్కరి పేరు మీద దాదాపుగా మూడు ఎకరాల పైకి ఐదు కుటుంబాలకు చెందాల్సి ఉంది. ఏళ్ల తరబడి కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నప్పటికీ కూడా అధికారులు స్పందించడం లేదు. అధికారులు మొత్తం రెవిన్యూలో పని చేసే రమేష్ అనే వ్యక్తికి వన్ సైడ్ చేసి అప్పనంగా రాసి ఇచ్చేశారు. తాతల ఆస్తి తరాలుగా ముగ్గురు అన్నదమ్ముల పేర్లు మీద కలిసి సర్వే నెంబర్ 103/2ఏ లో 8.81 ఎకరాలు, సర్వేనెంబర్ 104- 8.16 ఎకరాలు, సర్వేనెంబర్ 257- 19.47 ఎకరాల భూమి ఉంది. మొత్తం కలిపి 36.44 ఎకరాల భూమి కలదు. కంబయ్య వంశీయులకు సంబంధించిన భూమిని బుగ్గయ్య వంశీయులు అయిన తలారిగా పనిచేస్తున్న రమేష్ అనే వ్యక్తి ఆరుగురు అన్నదమ్ముల పేర్ల మీద ఆ భూమిని ఆక్రమించుకున్నారు. కంబయ్య వంశీయులు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నప్పటికీ కూడా వాటిని హోల్డ్ లో పెట్టి.... తలారిగా పనిచేస్తున్న రమేష్ అతని అన్నదమ్ముల పేర్ల మీద అన్యాక్రాంతంగా వెబ్ ల్యాండ్ లో వన్ బి, అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలను నమోదు చేసుకోవడం జరిగింది. తలారిగా పనిచేస్తున్న రమేష్ అతని అన్నదమ్ముల పై 36. 44 ఎకరాల భూమిని కాజేశారు. వీఆర్ఏ నుంచి తహసిల్దార్ వరకు
రెవెన్యూ అధికారులు మొత్తం కుమ్మక్కై తలారి గా పని చేస్తున్న రమేష్ అనే వ్యక్తికి అతని అన్నదమ్ములకు ఏకంగా వెబ్ ల్యాండ్లో పేర్లను నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేయడం ఆ మండలంలో చర్చనీయాంశంగా మారింది.

### తలారి రమేష్ వారి కుటుంబ సభ్యులపై వెబ్ ల్యాండ్ లో అన్యాక్రాంతంగా భూమి నమోదు

రెవెన్యూ అధికారులు మొత్తం తలారి రమేష్ కు సహకరించి వెబ్ లాండ్ లో అతనితో పాటు అతని అన్నదమ్ముల పేర్లు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం. కంబయ్య వంశీయులకు చెందాల్సిన భూమి బుగ్గయ్య వంశీయులు అయిన రమేష్ కుటుంబ సభ్యులపై అన్యాక్రాంతంగా రెవెన్యూ అధికారులు ఏకమై రాసి ఇవ్వడం సభబేనా. గ్రామంలో ఏ ఒక్కరిని విచారించుకున్నప్పటికీ కూడా ఆ భూమి మొత్తం కంబయ్య వంశీయులదే అని గ్రామస్తులు చెప్తారు అనేది వాస్తవం కాదా. కంబయ్య వంశీయులకు చెందాల్సిన భూమిని బుగ్గయ్య వంశీయులకు అప్పనంగా కట్టబెట్టారు. సాగు చేస్తున్న భూమిలో పది చింత చెట్లు, కరెంటు సర్వీస్ కూడా ఉన్నాయి. 1935 డాక్యుమెంట్ ప్రకారం సెట్టూరు మండలం లక్ష్మం పల్లి గ్రామానికి చెందిన నరసప్ప, గంగప్ప, కంబయ్య వారి పేర్ల మీద రిజిస్టర్ అవ్వడం జరిగింది. 1935 నుంచి మా తాతలు ఇప్పటివరకు సాగు చేస్తున్న భూమి వారి మరణానంతరం మాకు( మనవళ్ళు ) మా తల్లి దండ్రులకు చెందాల్సిన భూమి మాకు చెందకుండా కొందరు అడ్డుపడుతున్నారని వారి మనమల్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంశవృక్షం పరంగా పరిశీలిస్తే... తలారి కంబయ్య వారి అన్నదమ్ములు 5 మంది వారిలో ఒకరు మరణించారు. వారిలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. వీరిలో గంగప్ప, పాతప్ప, సన్న ఓబయ్య, పెన్నప్ప అనే నలుగురు వ్యక్తులు ఉన్నారు. వారికి ఎనిమిది మంది



సంతానం. వారి కుటుంబ సభ్యులకు మొత్తం ఆస్తి పంపకాలు రావాల్సి ఉంది.

### బాగ పరిష్కారాలు కాకనే తాతల ఆస్తి కాజేశారు

తాతలు గారి ఆస్తులు బాగ పరిష్కారాలు కాలేదు.
బాగ పరిష్కారాలు చేసుకుందాం అనే క్రమంలో
తలారి రమేష్ అనే వ్యక్తి రెవెన్యూ లో పనిచేయడం వల్ల
రెవిన్యూ అధికారులు మొత్తం ఆయనకి వత్తాసు పలికారు.
తాతల గారి ఆస్తి అయిన పంపకాలను సక్రమంగా చేయాల్సి ఉన్నప్పటికీ కూడా వాటిని పక్కనపెట్టి...
ఆస్తి మొత్తం తలారి రమేష్ కుటుంబ సభ్యులు కాజేశారు. ఈ మొత్తం ఆస్తి రమేష్ కాజేయడానికి కారణం రెవిన్యూ అధికారులు సహకరించడం వల్లనే సాధ్యమైందనే చెప్పవచ్చు. రమేష్ రెవిన్యూలో పనిచేయడం వల్ల తన పలుకుబడితో ఉన్నత అధికారులకు ముడుపులు అప్పజెప్పి అప్పనంగా 36.44 ఎకరాలను తన సొంతం చేసుకున్నాడు.మూడు తరాల ఆస్తిని రమేష్, అతని కుటుంబ సభ్యులపై ఎలా చేస్తారనేది బాధితుల మనోవేదన. కేవలం రెవిన్యూలో రమేష్ అనే వ్యక్తి పని చేయడం వల్లనే ఆయన పేరు మీద అతని అన్నదమ్ముల మీద వెబ్ ల్యాండ్ లో నమోదు చేయడం సాధ్యమైందని చెప్పకనే చెప్పవచ్చు.

### మండల తహసిల్దార్ ఏకపక్షంగా ముటేషన్ వ్యవహారం

భూ అక్కుదారులుగా ఉన్న కంబయ్య వంశీయులకు చెందాల్సిన భూమిని బుగ్గయ్య వంశీయులకు ధారాదత్తం చేసి కట్టబెట్టారు. జిల్లా కలెక్టర్ చొరవచూపి భూహక్కుదారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల తహసిల్దార్ ఏకపక్షంగా వ్యవహరించి ఏకంగా రమేష్ వారి కుటుంబ సభ్యులపై
36.44 ఎకరాలను ఏ రెవెన్యూ రికార్డులను పరిశీలించకుండా వారిపైన ముటేషన్ చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ముటేషన్ వ్యవహారంలో
ఆర్డీవో చొరవ చూపి ఊహకుదారుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి... హక్కుదారులకు న్యాయం చేయాల్సి ఉంది.
మండల తహసిల్దార్ పై జిల్లా కలెక్టర్ ఏ విధమైన చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

### వారితో మీరు సెటిల్మెంట్ చేసుకోండి ... తహసిల్దార్

.అనంతపురం జిల్లా సెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన కంబయ్య వంశీయులకు చెందాల్సిన భూమిని బుగ్గయ్య వంశీయులు అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్చార్జి కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి తమ గోడును విన్నవించుకున్నారు.
తాతల ఆస్తులు తమకు భాగం రావాల్సి ఉండగా గత నెలలో రీ సర్వే జరిగింది. రీ సర్వే జరగడం వల్ల కంభయ్య వంశీయుల భూమి మొత్తం బుగ్గయ్య వంశస్థులు పేర్లపై ఉండడంతో అనుమానం వచ్చి అధికారులను నిలదీయడంతో మీ పేర్లపై ఏమున్నాయో తీసుకురండి, ఇన్ని రోజులు మీరు ఏం చేస్తున్నారు.. బుగ్గయ్య వారికి ఏమన్నా లీజుకి ఇచ్చారా అని తహసిల్దార్ వ్యంగ్యంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం. ఒకవేళ కంబయ్య వంశస్థులు బుగ్గయ్య వంశస్థులకు లీజుకి ఇచ్చారు అంటే వారి దగ్గర అగ్రిమెంట్ ఉండాలి కదా... అగ్రిమెంటు లేకపోగా .... వీటిని ఆసరా చేసుకొని మండల తాసిల్దార్ ఏకంగా మీరు సెటిల్మెంట్ చేసుకోండి అని ఏకపక్షాన మాట్లాడడం మండలంలో చర్చనీయంశంగా మారింది. బుగ్గయ్య వంశస్తులతో సెటిల్మెంట్ చేసుకోండి... ఇది మండల తాసిల్దార్ నిర్వాకం.

### హక్కుదారుల భూమిని మరొకరికి కట్టబెట్టారు

సెట్టూరు మండల తహసిల్దార్ కార్యాలయాల్లో భూ సమస్యలు అధికంగానే ఉన్నాయి. వాటిని పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులే... భూ హక్కుదారులకు రావాల్సిన బాగ పరిష్కారాల వ్యవహారంలో సెటిల్మెంట్ చేసుకోండి అని తహసిల్దార్ నిర్భయంగా చెబుతుండడం గమనార్హం.
రెవిన్యూ రికార్డులను పరిశీలించి వ్యవహరించాల్సిన అధికారులే ఇలా ఏకపక్షాన మాట్లాడుతుండడం
పలు విమర్శలకు తావిస్తోంది. నిజంగా బూ హక్కుదారులు ఎవరు... ఆక్రమదారులు ఎవరు అని వారికి తెలిసినప్పటికీ కూడా... భూ ఆక్రమణదారుల వైపే ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. మండల రెవెన్యూ అధికారులు మొత్తం లక్షల రూపాయల ముడుపులకు అమ్ముడుపోయారనే



విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూములపై రెవెన్యూ దందా కొనసాగుతోంది అని చెప్పకనే చెప్పవచ్చు. జిల్లా ఏసీబీ అధికారులు సెట్టూరు మండల తహసిల్దార్ కార్యాలయం పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కిందిస్థాయి సిబ్బంది నుంచి మండల తహసిల్దార్ వరకు భూ కుంభకోణం లక్షల్లో జరుగుతోందని వీటిని బట్టి చెప్పకనే చెప్పవచ్చు. ఒక వంశానికి చెందాల్సిన భూమిని మరొక వంశానికి దార దత్తం చేసి రెవిన్యూ అధికారులు కట్టబెట్టడం రెవిన్యూలో పరిపాటుగా సాగుతోంది. ఈ వ్యవహార దందా మండల తహసిల్దార్ కనుసన్నల్లోనే జరుగుతుండడం గమనార్హం.1935 డాక్యుమెంట్ ప్రకారం చెందాల్సిన భూ హక్కుదారులకు తహసిల్దార్ సెటిల్మెంటు చేసుకోండి. అంటూ ఏకపక్షాన వ్యవహరిస్తున్నారు. అంటే మండల తహసిల్దార్ కు తెలిసి తలారి రాజేష్ కుటుంబ సభ్యులకు 36.44 ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఈ వ్యవహారంలో తహసిల్దార్ పాత్ర కీలకం.

### జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "స్పందన కరువు"

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అధికారులు
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భూ సమస్యలు అధికంగా ఉన్నప్పటికీ కూడా నిజమైన భూహక్కుదారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో లబ్ధిదారులకు స్పందన కరువైంది. ఏళ్ల తరబడి సాగులో ఉన్నప్పటికీ కూడా... రెవిన్యూ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి లక్షల రూపాయలను దండుకుని అప్పనంగా భూములను
తప్పుడు ఎండార్స్మెంట్ ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు పరిశీలించకుండా
అక్రమార్కులకు వంతు పాడడం ఎంతవరకు సమంజసం. గ్రామ రెవెన్యూ పరిధిలో భూ సమస్యలు అధికంగా ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులు ఇచ్చే ముడుపులకు తలొగ్గిన రెవెన్యూ అధికారులు
ఏకంగా పదుల ఎకరాలను కట్టబెట్టుతున్నారు.
బాధితులు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. బాధితుల భూ సమస్యలు సమస్యలుగానే మిగిలాయి. కానీ రెవెన్యూ అధికారులు మొత్తం అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారు. అక్రమార్కులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు ఏకంగా మండల తాసిల్దార్ కార్యాలయాల్లోనే
లక్షల రూపాయల ముడుపులు వారికి అందుతున్నాయని చెప్పకనే చెప్పవచ్చు. భూహక్కుదారులకు న్యాయం చేయాల్సిన రెవిన్యూ అధికారులు చేతులెత్తేస్తున్నారు.

### భూ హక్కుదారులకు కలెక్టర్ న్యాయం చేసేనా..

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో లబ్ధిదారులకు న్యాయం జరిగేనా. మండల తహసిల్దార్ కార్యాలయాల రెవిన్యూ అధికారులు ఏ ఒక్క అధికారి కూడా భూహక్కుదారులకు న్యాయం చేయకపోగా... అక్రమార్కుల వైపే వంతు పాడుతుండడం గమనార్హం. ఏళ్ల తరబడి భూ సమస్యలు సమస్యలుగానే మిగిలాయి. భూ హక్కుదారులకు న్యాయం చేయాల్సిన రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి లక్షల రూపాయలను దండుకుంటున్నారు. ఏకంగా కోట్లకు పడుగులెత్తిన అధికారులు జిల్లా వ్యాప్తంగా కోకొల్లలు. అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న రెవెన్యూ అధికారులపై జిల్లా ఏసీబీ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూ హక్కుదారులు ఏళ్ల తరబడి జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ కూడా సమస్యలు సమస్యలుగానే మిగిలాయి. జిల్లావ్యాప్తంగా రెవెన్యూ అధికారులు భూ సమస్యలను పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు లక్షల్లో నష్టపోతున్నారు. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ... ఏకంగా ఆ భూ యజమానులు కొందరు మరణించిన పాపాన పోలేదు. ఈ పాపం రెవిన్యూ అధికారులదే అని చెప్పకనే చెప్పవచ్చు. భూ సమస్యలను పరిష్కరించాల్సిన రెవిన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమార్జనే ధ్యేయంగా పని చేస్తున్న మండల తహసిల్దార్ల పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. భూ హక్కుదారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి భూ హక్కు దారులకు న్యాయం చేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

---

# రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలు

## నివాళులర్పించిన జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అమరావతి సంస్థానాధీశులు, గొప్ప దాత, ఆధ్యాత్మిక చింతనాపరులు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సేవలు సామాన్యులకే కాకుండా పాలకులకు కూడా ఆదర్శప్రాయమని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ కొనియాడారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. తెలుగు నేల గర్వించదగ్గ గొప్ప పాలకుల్లో వెంకటాద్రి నాయుడు గారు ఒకరని పేర్కొన్నారు.

**పాలనా దక్షత - ఆధ్యాత్మిక సేవ:**
1783 నుండి 1816 వరకు సుమారు 33 ఏళ్ల పాటు సాగిన ఆయన పాలన చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది.కృష్ణా తీరంలోని



అమరావతిని రాజధానిగా చేసుకుని, ఆ ప్రాంతాన్ని గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది.
దేవాలయాల నిర్మాణం:మంగళగిరిలోని ప్రసిద్ధ పానకాల లక్ష్మీ నరసింహస్వామి 11 అంతస్తుల గాలిగోపురం (దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటి) నిర్మించింది వీరే. చేబ్రోలులోని చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం వంటి వందలాది ఆలయాల నిర్మాణం ఆయన భక్తికి నిదర్శనం.
క్షేత్రాల అభివృద్ధి: శ్రీశైలం, పొన్నూరు వంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది.

**మానవతా దృక్పథం - దానగుణం:**
**డొక్కల కరువు కాలంలో సేవ:** 1790వ దశకంలో సంభవించిన భయంకరమైన 'డొక్కల కరువు' సమయంలో గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి వేలాది మంది ప్రాణాలను కాపాడిన గొప్ప మానవతావాది.
**యాత్రికుల సౌకర్యార్థం :** కాశీ నుండి రామేశ్వరం వరకు వెళ్లే యాత్రికుల కోసం సత్రాలు నిర్మించి, అన్నదానాలు చేసిన 'దానకర్ణుడు' ఆయన బ్రిటీష్ పాలనా కాలంలో కూడా స్వధర్మాన్ని కాపాడుతూ, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం మనందరి బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఆయన ధర్మగుణం, సేవా భావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళు లర్పించారు.

# ఎవరూ ఆందోళన చేయవద్దు

## తహసిల్దార్ ఉషారాణి




**పెద్దవడుగూరు ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్ )**వాహనదారులకు పెట్రోలు, డిజిల్ కొరత రానివ్వకుండా చూడాలని పెట్రోలు బంకుల యజమానులకు తహసీల్దారు ఉషారాణి సూచించారు. సోమవారం ఆమె మండలంలోని కాశేపల్లి, మిడుతూరు, పెద్దవడుగూరు, అప్పేచెర్ల ప్రాంతాల్లో ఉన్న పెట్రోలుబంకులను ఆమె పరిశీలించి తనిఖీలు చేపట్టారు. మండల వ్యాప్తంగా పది బంకులు ఉన్నాయని వీటిలో రెండుమాత్రమే నిల్వలు లేవని మిగతాచోట్ల డిజిల్, పెట్రోలు యదావిదిగా లభిస్తున్నదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. నిల్వలు ఉంచుకుని స్టాక్ లేదని బోర్డులు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె బంకు యజమానులకు సూచించారు. ఆమె వెంట వీఆర్వోలు అంజి తదితరులు ఉన్నారు.

# ఫ్రీగా పెట్రోల్ పంపిణీ!

## నో స్టాక్ బోర్డుల వేళ.. పెద్ద మనసు చాటుకున్న తిరుపతి బంక్ యజమాని..

**తిరుపతి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రాష్ట్రంలోని చాలా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండగా, స్టాక్ ఉన్న కొన్ని చోట్ల వాహనదారులు కిలోమీటర్ల కొద్దీ బారులు తీరుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను చక్కదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, తిరుపతికి చెందిన ఓ పెట్రోల్ బంక్ యజమాని తన పెద్ద మనసు చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.



తిరుపతి రూరల్ మండలం, తనపల్లి వద్ద ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ యజమాని రొమ్మల రాజేష్ రెడ్డి, ప్రజల కష్టాలు చూసి చలించిపోయారు. తన బంకుకు వచ్చిన వాహనదారులకు ఉచితంగా లీటర్ పెట్రోల్ పంపిణీ చేస్తున్నారు. దాదాపు 5 వేల మందికి పెట్రోల్ ఉచితంగా అందించామని.. తన వద్ద స్టాక్ ఉన్నంత వరకు ఈ సేవ కొనసాగిస్తానని ఆయన తెలిపారు. అంతేగాక ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూలో నిలబడిన వారికి ఉచితంగా వాటర్ బాటిళ్లు కూడా అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు.
ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... "గత మూడు రోజులుగా రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్ కొరతను, ప్రజల ఆందోళనను చూస్తున్నాను. ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తులు, స్థానికులు పడుతున్న ఇబ్బందులు నన్ను కదిలించాయి. వారికి భరోసా ఇచ్చేందుకే నా వంతుగా ఈ చిన్న సాయం చేస్తున్నాను. ఎండలో వారి బాధను చూడలేకపోయాను" అని వివరించారు.
రాష్ట్రంలో ఇంధన కొరతను నివారించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ కంపెనీలతో చర్చిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే, తన బంకుకు మళ్లీ స్టాక్ వచ్చిన వెంటనే మరికొన్ని రోజులు ఉచితంగా పెట్రోల్ పంపిణీ చేస్తానని రాజేష్ రెడ్డి ప్రకటించారు. రొమ్మల రాజేష్ రెడ్డి గతంలో తన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్థానికులు చెబుతున్నారు. అసలే పెట్రోల్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉచితంగా ఇంధనం అందించడం గొప్ప విషయమని వాహనదారులు ఆయనను ప్రశంసిస్తున్నారు.

# ఏపీ-ఒడిశా సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత..

## ఒడిశా అధికారులపై మంత్రి సంధ్యారాణి ఫైర్


**ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్-ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నలుగుతున్న కొఠియా గ్రామాల వివాదం మరోసారి భగ్గుమంది. జనగణన సేకరణ కోసం వచ్చిన ఒడిశా అధికారుల చర్యలతో సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు స్థానిక గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.




వివరాల్లోకి వెళితే... పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం గంజాయిభద్ర పంచాయతీ పరిధిలోని ఎగువశెంబి గ్రామంలో ఒడిశా అధికారులు శనివారం జనగణన చేపట్టేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడి గిరిజనులు తాము ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారమని, ఒడిశా అధికారులకు ఎలాంటి వివరాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. తమ వివరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నమోదు చేసుకుంటుందని స్పష్టం చేశారు.
ఈ క్రమంలో ఒడిశా అధికారుల చర్యలను వ్యతిరేకించిన తాడంగి చిరంజీవి, తాడంగి పిలుకులు అనే ఇద్దరు స్థానికులపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఒడిశా పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని తమ రాష్ట్రానికి తరలించారు. ఈ విషయం తెలియగానే ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో స్పందించారు.
ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దులోని 21 గ్రామాల్లో ఒడిశా పోలీసులు తరచూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రతి పౌరుడికి నచ్చిన చోట జీవించే హక్కు ఉందని, అమాయక గిరిజనులను బెదిరించి, అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. న్యాయస్థానం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఏపీ భూభాగంలోకి వచ్చి ఒడిశా అధికారులు పెత్తనం చేయడం, దౌర్జన్యానికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన ఇద్దరినీ తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.
సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాజా ఘటనతో కొఠియా వివాదం మరోసారి తెరపైకి రాగా, ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# మరోసారి ఇరాన్ దూకుడు.. భారతీయులున్న ట్యాంకర్‌పై కాల్పులు

**ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒమన్‌లోని షినాస్ ఓడరేవు సమీపంలో భారతీయ నావికులున్న ఒక రసాయన ట్యాంకర్‌పై ఇరాన్ కోస్ట్ గార్డ్ కాల్పులు జరిపినట్లు భారత ఓడరేవులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. టోగో దేశ జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంటీ సైరన్' అనే ఈ ట్యాంకర్‌లోకి కొందరు వ్యక్తులు ప్రవేశించినట్లు తెలిపింది.



ఏప్రిల్ 25న ఈ ఘటన జరిగిందని, ఆ సమయంలో ఆ నౌక సమీపంలో ఇతర నౌకలు కూడా ఉన్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మందీప్ సింగ్ రణధావా తెలిపారు. పశ్చిమాసియాలో తాజా పరిణామాలపై జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఇరాన్ కోస్ట్ గార్డ్ హెచ్చరికగా ఈ కాల్పులు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు.
ఈ ప్రాంతంలో భారత నావికుల భద్రత, నౌకల కార్యకలాపాల కొనసాగింపు కోసం విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో కలిసి నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని రణధావా వివరించారు. డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ ఇప్పటివరకు 7,780 కాల్స్, 16,650 ఈమెయిళ్లను స్వీకరించిందని, 2,770 భారత నౌకలతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. "ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.
ఇటీవలి కాలంలో ఇరాన్ నుంచి ఇటువంటి దాడులు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఏప్రిల్ 22న భారత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న ఒక నౌకపై, అలాగే ఏప్రిల్ 18న హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు భారత నౌకలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. ఈ ఘటనలపై భారత్ అప్పట్లోనే ఇరాన్‌కు తీవ్ర నిరసన తెలిపింది. అయితే, అనుమతి లేకుండా తమ జలాల్లోకి ప్రవేశించడం వల్లే దాడి చేశామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ నేవీ (ఐఆర్జీసీ-ఎన్) ప్రకటించింది.

# దేశంలోనే తొలి టెలి-రోబోటిక్ సర్జరీ చేసిన నారాయణ-జీఎస్ఎల్ ఆసుపత్రులు..

**చంద్రబాబు అభినందన**

**టెక్నాలజీతో నాణ్యమైన వైద్యసేవలు**

**వందల కిలో మీటర్ల దూరం నుంచి అందుబాటులోకి స్పెషలిస్టుల సేవలు**

**ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఈ సాంకేతికత భవిష్యత్తులో వైద్య సేవల రూపురేఖలను పూర్తిగా మార్చేస్తుందన్న చంద్రబాబు టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తే వైద్య సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈరోజు క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును నారాయణ మెడికల్ కాలేజీ-ఆసుపత్రులు, జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ-ఆసుపత్రుల యజమాన్యాలకు చెందిన ప్రతినిధులు కలిశారు. ఇటీవల తమ రెండు ఆసుపత్రులు కలిసి టెలి-రోబోటిక్ సర్జరీ నిర్వహించినట్టు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు.



టెలి-రోబోటిక్ సర్జరీ జరిగిన తీరును ఆయా మెడికల్ సంస్థల యాజమాన్యాలకు చెందిన ప్రతినిధులు సింధూర, గన్ని భాస్కరరావు సీఎంకు వివరించారు. నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో ఉన్న రోగికి రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులు రోబో ద్వారా సర్జరీ చేశానని... అలాగే జీఎస్ఎల్‌లో ఉన్న రోగికి నారాయణ ఆసుపత్రి వైద్యులు దూరం నుంచే శస్త్రచికిత్స నిర్వహించారని తెలిపారు. దేశంలోనే తొలిసారి ఈ తరహా సర్జరీ నిర్వహించినట్టు వెల్లడించారు.
ఈ సందర్భంగా రెండు ఆసుపత్రుల యజమాన్యాలను చంద్రబాబు అభినందించారు. టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే దూరంగా ఉన్నా సరే నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని ఈ సంస్థలు నిరూపించాయని సీఎం అన్నారు. రెండు రోజుల వ్యవధిలో నాలుగు సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం విశేషమన్నారు. వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న రోగులకు కూడా ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించిన డాక్టర్లు ఎక్కడి నుంచైనా సర్జరీ చేయగలిగే ఈ సాంకేతికత భవిష్యత్తులో వైద్య సేవల రూపురేఖలను పూర్తిగా మార్చేస్తుందని సీఎం పేర్కొన్నారు.

# తాడిపత్రిలో హిజ్రా దారుణ హత్య.. ముగ్గురి అరెస్ట్!

**తాడిపత్రి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా తాడిపత్రిలో మల్లిక అనే హిజ్రా అనుమానాస్పద మృతి ఘటన తీవ్ర కలకలం రేపింది. మల్లిక రైలు పట్టాలపై శవంగా కనిపించడంతో ఇది ముమ్మాటికీ హత్యేనని, ప్రత్యర్థి వర్గం వారే ఈ దారుణానికి పాల్పడ్డారని తోటి హిజ్రాలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తాడిపత్రికి చెందిన మల్లిక నిన్న సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు ఆమెను ఆటోలో బలవంతంగా ఎక్కించుకుని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ కిడ్నాప్ దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిన్న రాత్రి చల్లవారిపల్లి రైల్వే గేట్ సమీపంలో పట్టాలపై మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో, పోలీసులు అక్కడికి చేరుకుని దాన్ని మల్లిక మృతదేహంగా గుర్తించారు.
మల్లిక మరణ వార్త తెలియగానే తోటి హిజ్రాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ప్రత్యర్థి గ్రూపు వారే పథకం ప్రకారం మల్లికను కిడ్నాప్ చేసి హత్య చేశారని వారు ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు.. శిరీష, సంగీత, రాధ అనే ముగ్గురు హిజ్రాలను అనుమానితులుగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హిజ్రా వర్గాల మధ్య ఉన్న గ్రూపు తగాదాలే ఈ హత్యకు కారణమా? లేక మరో కోణం ఉందా? అనే దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

# శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం.. అదుపులోకి తెచ్చిన అధికారులు



**తిరుపతి ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జీవకోన అటవీ రేంజ్‌లోని మొండోడికోన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అవి ఉద్ధృతంగా మారి, నగరం నుంచి కూడా దట్టమైన పొగ, అగ్నికీలలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ, టీటీడీ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ లైన్లు ఏర్పాటు చేసి, ఫైర్ బీటర్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం కాలిపోయిందని, విలువైన వృక్షసంపద, వనమూలికలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటల ధాటికి వన్యప్రాణులు భయంతో పరుగులు తీశాయి.ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై జిల్లా అటవీ అధికారి వి.సాయిబాబా ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండిపోయిన గడ్డి అంటుకుందా?, లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని డీఎఫ్‌వో తెలిపారు. ఎర్రచందనం గిడ్డంగులు సమీపంలో ఉండటంతో ఆ ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

# విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణకు నో..

## పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు



**ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**
నటుడు, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ చీఫ్ విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్‌లోని ఆర్థిక వివరాలపై విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.
వివరాల్లోకి వెళితే... చెన్నైకి చెందిన ఎంపీ వెంకటేశ్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విజయ్ తన ఫారం 26 అఫిడవిట్‌లో ఆర్థిక వివరాలను తప్పుగా చూపారని, కొన్ని కీలక విషయాలను దాచిపెట్టారని పిటిషనర్ ఆరోపించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు, అనుబంధ సంస్థలకు కోట్ల రూపాయల విలువైన రుణాలు ఇచ్చినట్లు చూపిన విజయ్, అదే సమయంలో తనకు ఎలాంటి అప్పులు లేవని ప్రకటించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన భార్యకు రూ.12 కోట్లకు పైగా రుణం ఇచ్చినట్లు పేర్కొనడం వంటి లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయని తెలిపారు.
ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 సెక్షన్ 33ఏ ప్రకారం అభ్యర్థులు పూర్తి, పారదర్శకమైన సమాచారం ఇవ్వాలని, కానీ విజయ్ సమర్పించిన వివరాలు ఓటరుకు సమాచారం తెలుసుకునే హక్కును కాలరాసేలా ఉన్నాయని పిటిషనర్ వాదించారు. ఈ వ్యవహారంపై ఆదాయపు పన్ను శాఖ, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎన్నికల సంఘంతో ప్రాథమిక విచారణ జరిపించాలని కోరారు.అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి సంజయ్ వి. గంగాపూర్వాలా ధర్మాధికారి, జస్టిస్ అరుళ్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం, పిటిషన్‌ను విచారణకు స్వీకరించకుండానే కొట్టివేసింది. ఎలాంటి విచారణకు ఆదేశించకుండానే పిటిషన్‌ను తిరస్కరించింది.కాగా, విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లోని అవకతవకలపై దాఖలైన మరో పిటిషన్ ఇప్పటికే హైకోర్టులో విచారణలో ఉంది. ఆ కేసులో రూ.100 కోట్లకు పైగా వివరాలు వెల్లడించలేదని ఆరోపణలు రావడంతో కోర్టు ఈ నెల 20న కేంద్ర ఎన్నికల సంఘం, ఆదాయపు పన్ను శాఖకు నోటీసులు జారీ చేయడం గమనార్హం. విజయ్ 2024లో 'తమిళగ వెట్రి కళగం' పార్టీని స్థాపించి, 2026 ఎన్నికల్లో పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే.

# 56 మంది రైతులకు డీ-నోటిఫై క్లియరెన్స్ పత్రాల పంపిణీ

**దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ, నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు మరియు 22`A(1) భూములకు సంబంధించిన 56 మంది రైతులకు డీ-నోటిఫై క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి అర్హులైన రైతులకు డీ-నోటిఫికేషన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం 2017లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందని, ఆ చట్టం ప్రకారం గత 12 ఏళ్లుగా నిరంతరాయంగా భూమిని అనుభవిస్తున్న వారికి క్రమబద్ధీకరణ చేసే అవకాశం కల్పించినట్లు వివరించారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలను కూడా తుది దశలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు, నీటి వనరులు (కుంటలు, వాగులు, వంకలు, చెరువులు) మరియు పోరంబోకు భూములను సంరక్షించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని స్పష్టం చేశారు. రెవెన్యూ, వాటర్ రిసోర్సెస్, ఆర్ & బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ భూముల పరిరక్షణలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. గత ఐదారు సంవత్సరాలుగా వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు మరియు 22-ూా(1) భూముల సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ ప్రక్రియలో తహశీల్దార్లు, ఆర్డీఓలు మరియు సంబంధిత సిబ్బంది కీలక పాత్ర పోషించారని అభినందించారు. సంబంధిత సర్వే నంబర్ల భూములను ఐజీఆర్ఎస్ నిషేధిత జాబితా నుంచి డీ-నోటిఫై చేయాలని రిజిస్ట్రార్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 56 మంది రైతులకు డీ-నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో ఆత్మకూరు మండలానికి చెందిన రైతులకు 63.69 ఎకరాలు, నంద్యాల, డోన్, బనగానపల్లె మండలాలకు చెందిన రైతులకు 85.51 ఎకరాల విస్తీర్ణంలో భూములకు సంబంధించిన క్లియరెన్స్ పత్రాలు పంపిణీ చేశారు.

# రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సేవలు చిరస్మరణీయం: కలెక్టర్ రాజకుమారి

**ప్రజా సంక్షేమానికి అంకితభావంతో నిలిచిన మహారాజుకు ఘన నివాళి**





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**

ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో విశేష కృషి చేసి "ప్రజల రాజు"గా పేరు పొందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గుణ భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రముఖ జమీందారులలో ఒకరని తెలిపారు. గుంటూరు జిల్లాలోని అమరావతి ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని ఆయన పరిపాలన సాగించారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ధార్మిక సేవలు, వ్యవసాయ అభివృద్ధి, పట్టణ నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు. 1761 ఏప్రిల్ 27న జగ్గన్న, అచ్చమ్మ దంపతులకు జన్మించిన వెంకటాద్రి నాయుడు, కృష్ణా జిల్లాలోని చింతపల్లి సంస్థానానికి చెందినవారని, 1783లో పట్టాభిషేకం పొందారని తెలిపారు. ప్రజలపై అధిక పన్నుల భారం మోపడానికి ఆయన వ్యతిరేకంగా నిలిచారని చెప్పారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి సమర్ధవంతమైన పాలన అందించారని వివరించారు. కరువు సమయంలో ప్రజలను ఆదుకునేందుకు ధనాగారాన్ని సిద్ధం చేసి సహాయం చేయడంతో ప్రజలు ఆయనను "ప్రజల రాజు"గా గౌరవించారని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనలో సైన్యం తగ్గించబడిన అనంతరం రాజధానిని అమరావతి (ధరణికోట)కు మార్చి అద్భుత కట్టడాలను నిర్మించారని తెలిపారు. గుంటూరు జిల్లాలోని పొన్నూరులో అమరేశ్వరాలయాన్ని పునర్నిర్మించిన ఘనత కూడా ఆయనదేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామ క్షేత్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దైవభక్తితో అనేక ఆలయాలను నిర్మించి ధార్మిక సేవలకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకేచోట ప్రతిష్ఠించబడిన అరుదైన ఆలయాన్ని నిర్మించారని, ఆ ఆలయంలో శివుడికి చేసే అభిషేక జలం మరియు విష్ణువుకు సమర్పించే పుష్పాలు కిందనున్న బ్రహ్మదేవుని పాదాల వద్దకు చేరేలా ప్రత్యేక నిర్మాణం ఉందని వివరించారు. పొన్నూరులో నిర్మించిన ఆలయాలు, గోపురాలు, తొమ్మిది ఆలయాల సముదాయం ఆయన వైభవాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. ధర్మం, న్యాయం, అభివృద్ధి కోసం కృషి చేసిన మహారాజుగా గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారని కలెక్టర్ కొనియాడారు. ఇటీవల ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా ఈ చారిత్రక ప్రదేశాలను సందర్శించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఎస్సీ ఎస్టీ రోస్టర్ ప్రకారం పదోన్నతులు కల్పించాలి




**నంద్యాల ఏప్రిల్ 27( రిపబ్లిక్ న్యూస్) :**

ఎస్ ఏ అన్ని సబ్జెక్టులు),Grade`2 హెచ్ఎం అన్ని మేనేజ్మెంట్( జిల్లా పరిషత్ మరియు మున్సిపల్)ల పదోన్నతులలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు జీవో. ఎం.ఎస్. నంబర్ 77 ప్రకారము రోస్టర్ కం మెరిట్ విధానములో పదోన్నతులు చేపట్టాలని కర్నూలు జిల్లా విద్యాశాఖ ఏడి అస్లాం భాష ని కలిసి వినతి పత్రం ఇవ్వడం అయినది. మున్సిపల్ మేనేజ్మెంట్లో 20 25 లో జరిగిన గ్రేడ్-2 హెచ్ఎం పదోన్నతులలో ఎస్టి రోస్టర్ పాయింట్ 8 ను భర్తీ చేయలేదన్నారు. దానిని ఎస్టీ బ్యాక్ లాగ్ కింద ఎస్టి అభ్యర్థికి తక్షణమే పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.పి.డి మరియు పిఇటి అసోసియేషన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, రవికుమార్, దేవేంద్ర, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, కర్నూలు జిల్లా అధ్యక్షుడు తేనే సాయిబాబా, నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న పాల్గొన్నారు.

# నంద్యాలలో ఇంధన కొరత లేదు

## సరఫరా సాధారణ స్థితిలోనే: కలెక్టర్ భరోసా

**పానిక్ బాయింగ్ వద్దు.. అవసరానికి మాత్రమే ఇంధనం వినియోగించాలి: జిల్లా యంత్రాంగం సూచనలు**

**పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు - బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు -కూపన్ తప్పనిసరి.. క్యాన్లలో ఇంధన సరఫరాపై కఠిన నిబంధనలు అమలు**







**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఐఓసిఎల్ , బిపిసిఎల్ , హెచ్‌పిసిఎల్ వంటి పలు పెట్రోల్ బంకులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని స్పష్టంచేశారు. ప్రస్తుతం ఎక్కడా ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరానికి అనుగుణంగా అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సరఫరా సజావుగా కొనసాగుతున్నందున, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోరని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 223 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, వాటిలో 33 రిలయన్స్, 2 జియో బంకులు ఉండగా, మిగిలినవి ఐఓసిఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయన్నారు. అన్ని బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని కలెక్టర్ ధృవీకరించారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం సమయంలో తాత్కాలికంగా డీజిల్ నిల్వలు తగ్గిన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులతో సమన్వయం చేసి, సాయంత్రం 5 గంటల కల్లా అన్ని బంకుల్లో సరఫరా సాధారణ స్థితికి తీసుకువస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురికాకుండా, సాధారణ అవసరాలకు సరిపడా మాత్రమే ఇంధనం వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కాన్లలో లేదా డ్రమ్‌లలో అధిక మొత్తంలో ఇంధనాన్ని నిల్వ చేయవద్దని సూచించారు. ఇంధనాన్ని కాన్లలో సరఫరా చేయడంపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు డీజిల్ కావాలంటే సంబంధిత వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ ధృవీకరించిన కూపన్ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రధాన ఆయిల్ కంపెనీల పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి బంక్ వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులను పర్యవేక్షణ కోసం నియమించామన్నారు. పెట్రోల్, డీజిల్‌ను లూజ్‌గా (క్యాన్లు, బాటిళ్లలో) విక్రయించడం పూర్తిగా నిషేధించామని, కేవలం అధికారుల ధృవీకరణ ఉన్న కూపన్‌తోనే రైతులకు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నందున ప్రజలు ఎవరూ భయాందోళనలకు గురికావద్దని, అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేయకుండా సహకరించాలని ఎస్పీ సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు సహకరించి పరిస్థితిని సాధారణంగా కొనసాగించేందుకు సహాయం చేయాలని అధికారులు కోరారు.

# స్వీయ గణన పూర్తి చేయాలి

**ఇంధన నిల్వలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ**

**నో స్టాక్ బోర్డులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 27 (రిపబ్లిక్ న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు తమ వ్యక్తిగత వివరాలతో పాటు కార్యాలయ సిబ్బంది వివరాలను తప్పనిసరిగా తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జనగణన, పెట్రోల్/డీజిల్ నిల్వలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలు, నియోజకవర్గాల పునర్విభజన, అభివృద్ధి అంచనాలు వంటి కీలక అంశాలు నిర్ణయించబడతాయని తెలిపారు. జిల్లాలో సుమారు 20 వేల ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, అందరూ తమ వివరాలను సమయానికి నమోదు చేయాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.

### ఇంధన నిల్వలు సాధారణ స్థితికి

జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు వదంతులను నమ్మకుండా సాధారణ వినియోగాన్ని కొనసాగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అధికంగా నిల్వ చేసుకునే ఉద్దేశంతో పెద్ద క్యాన్లతో రావడం వల్లే తాత్కాలిక సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. సాధారణంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇంధన సరఫరా జరుగుతుందని వివరించారు. జిల్లాలో రోజువారీగా పెట్రోల్ వినియోగం సుమారు 2.58 లక్షల లీటర్లు, డీజిల్ వినియోగం 5.29 లక్షల లీటర్ల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 203 పెట్రోల్ బంకులు ఉండగా, ఐఓసిఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు నయారా, రిలయన్స్ వంటి ప్రైవేట్ బంకులు కూడా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇంధన సరఫరా అనంతపురం, కడప మరియు కాకినాడ ప్రాంతాల నుంచి జరుగుతోందని వివరించారు.

### కట్టుదిట్టమైన తనిఖీలు : నిబంధనలు తప్పనిసరి

ఆర్డీఓలు, తహసీల్దార్లు పెట్రోల్ బంకులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తే, వెంటనే 'డిప్' పద్ధతి ద్వారా ట్యాంకుల్లోని నిల్వలను పరిశీలించాలని సూచించారు. స్టాక్ ఉండి కూడా కావాలనే బోర్డులు పెడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే బంకులను సీజ్ చేయాలని హెచ్చరించారు. ప్రతి పెట్రోల్ బంకు వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలతో కూడిన మూడు సభ్యుల బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ అవసరాల దృష్ట్యా హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు 50 లీటర్లు, కార్లకు 15 లీటర్లు, బైక్‌లకు 3 నుండి 5 లీటర్ల వరకు మాత్రమే ఇంధనం ఇవ్వాలని సూచించారు. పరిశ్రమలకు చెందిన వాహనాలు క్యూ లైన్‌లోకి రానీయవద్దని ఆదేశించారు. అత్యవసర అవసరాల కోసం అంబులెన్సులు, పోలీస్ వాహనాలకు 1,500 నుంచి 2,500 లీటర్ల వరకు 'డెడ్ స్టోరేజ్' నిల్వ ఉంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా స్టాక్ సమస్యలు ఉన్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో పరిస్థితి సాధారణంగా ఉందని, సాయంత్రం నాటికి అన్ని ప్రాంతాల్లో ఇంధన సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని కలెక్టర్ వెల్లడించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 27, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com